JANASAMAYAM FORTNIGHTLY

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక,రాజకీయ పక్షపత్రిక

సంపుటి:1 సంచిక:5 16-30 జూన్ 2026 ఎడిటర్: వి.యాదమ్మ పేజీలు:52 వెల:20/-







## పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తా...

## పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా

JANASAMAYAM FORTNIGHTLY

Registration No: TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

## తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో రాజకీయ,సామాజిక, మానవీయ కథనాలు వ్రాసే జర్నలిస్టులు , వ్యాసకర్తలు మీరు వ్రాసిన కథనాలను మాకు పంపించండి .



TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 05 16-30 జూన్ 2026 పేజీలు : 52 వెల : 20/-

లోపల పేజీలో....

| | |
|---|---|
| ఒక్కడే | 5 |
| అంతరగంగ | 7 |
| పర్యాటక | 10-11 |
| బిర్సాముండా | 15 |
| రాణి గైడిన్ల్యూ | 16 |
| పిల్లల మర్రి | 20 |
| హైడ్రా | 31 |
| రాజ్యాంగం | 38-42 |
| సాహిత్యం | 43 |
| ఆరోగ్యం | 45 |
| క్రీడలు | 48 |
| సినిమా | 49 |

Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

# సంపాదకీయం

ప్రజాపాలనలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై ఉంది. గత ప్రభుత్వం పదేళ్లల్లో ప్రాజెక్టు పనుల కోసం ఒకలక్ష ఎనబైఒకటి వేల కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు ఉన్నా... పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం తక్కువ నిధులు ఖర్చుచేశారని, కనీసం భూసేకరణ కూడా పూర్తిచేయలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల లెక్కలు చెప్పింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా తొంబై టియంసిల నీళ్లు జిల్లాలో సాగునీటికి,తాగునీటికి ఉపయోగించాలి. జూరాల,భీమా,నెట్టెంపాడు,కోయిల్‌సాగర్,కల్వకుర్తి ప్రాజెక్టులను పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పూర్తి చేస్తే పాలమూరు జిల్లాలో ఇరవై లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించే అవకాశం ఉందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. గత ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి పథకానికి కేవలం ఇరవై ఏడువేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నది ప్రస్తుత ప్రభుత్వం అంటుంది. కనీసం భూ సేకరణ కూడా పూర్తి చేయ్యలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అయితే పాలమూరు జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత ముఖ్యమంత్రి తీసుకొంటే అధికారులు చెప్పే ఇరవైఆరు లక్షల ఎకరాలలో సాగునీరు అందుతుంది. బీడుపడ్డ పొలాలు పంట పొలాలుగా మారుతాయి. అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రాంతం నుండి నిత్యం బొంబాయికి వెళ్లే వలస బతుకులు మారుతాయని ఆశిద్దాం...


V. yadamma

– ఎడిటర్

# ఒక్కడే కొండను చీల్చిన మనిషి కథ

## దశరథ్ మాంఝీ

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన సాధారణ మనిషి 1960వ దశకం...బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామం గెహ్లౌర్ ఆ గ్రామం చుట్టూ భారీ కొండలు ఉండేవి. గ్రామస్తులు ఆసుపత్రికి వెళ్లాలన్నా, మార్కెట్‌కు వెళ్లాలన్నా, పాఠశాలకు వెళ్లాలన్నా ఆ కొండ చుట్టూ దాదాపు 55 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. అలాంటి గ్రామంలో నివసించేవాడు లిదశరథ్ మాంజీలి.పేద కూలీ. రోజూ కష్టపడి పనిచేస్తేనే కుటుంబానికి భోజనం.అతని జీవితంలో అత్యంత విలువైన వ్యక్తి అతని భార్య లిఫగునియా దేవిలి. ఒక రోజు ఆమె భర్తకు భోజనం తీసుకెళ్లడానికి కొండ ఎక్కుతూ వెళ్తోంది.అనుకోకుండా జారి కిందపడింది. తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రికి తీసుకెళ్లాలి... కానీ ఆసుపత్రి చాలా దూరం. మధ్యలో పెద్ద కొండ. రోడ్డు లేదు. సమయానికి వైద్యం అందక ఆమె మరణించింది. ఆ రోజు దశరథ్ మాంఝీ గుండె పగిలిపోయింది. భార్యను కోల్పోయిన బాధ ఒకవైపు.. తన గ్రామ ప్రజలు కూడా ఇదే కష్టాన్ని ప్రతిరోజూ అనుభవిస్తున్నారనే ఆలోచన మరోవైపు. అప్పుడు అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు. ”ఈ కొండే నా భార్యను నన్ను దూరం చేసింది... ఈ కొండను నేనే తొలగిస్తాను.” ప్రజలు నవ్వారు. ఒక్కడివి నువ్వు... కొండను ఎలా పగలగొడతావు? పిచ్చి పట్టిందా?’ అన్నారు. కానీ అతను వినలేదు. 1960లో ఒక సుత్తి, ఒక ఉలి కొనుగోలు చేశాడు. అదే అతని ఆయుధం. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొండను కొట్టేవాడు.ఎండ.. వాన.. చలి. ఏదీ అతన్ని ఆపలేదు. ఒక రోజు కాదు.. ఒక నెల కాదు. ఒక సంవత్సరం కాదు... 22 సంవత్సరాలు. ప్రపంచం అతన్ని పిచ్చివాడని అనుకుంది. కానీ అతను తన లక్ష్యాన్ని వదిలిపెట్టలేదు.



చివరకు. 1982లో. అసాధ్యం అనుకున్న పని సాధ్యమైంది. దశరథ్ మాంఝీ ఒక్కడే కొండను చీల్చి రహదారి నిర్మించాడు. దాదాపు 360 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు, 25 అడుగుల లోతులి గల మార్గాన్ని సృష్టించాడు. ఒకప్పుడు 55 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన దూరం...కేవలం 15 కిలోమీటర్లకు తగ్గిపోయింది.
అతను ఇంజనీర్ కాదు. అధికారి కాదు.
రాజకీయ నాయకుడు కాదు. ఒక సాధారణ కూలీ.
కానీ తన సంకల్పంతో ఒక కొండను ఓడించాడు.
దశరథ్ మాంఝీ మనకు చెప్పిన గొప్ప పాఠం ఏమిటంటే... మనిషి బలహీనుడు కాదు... తన లక్ష్యాన్ని వదిలేసినప్పుడు మాత్రమే బలహీనుడు అవుతాడు.”లిలి

***22 సంవత్సరాల శ్రమ...***

***ఒక సుత్తి...***

***ఒక ఉలి...***

***ఒక మనిషి సంకల్పం...***

***అంతే...***

**ఒక కొండ దారి ఇచ్చింది.**

# ఎన్నికల్లో పొత్తుల పై తేల్చేసిన కేటీఆర్, మారుతున్న లెక్కలు

తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ 2034 వరకు అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ ధీమాగా చెబుతున్నారు. తమ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ భరోసాగా ఉంది. బీజేపీ అధికారం దక్కించుకుటుందని కమలం పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో పొత్తుల లెక్కలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. తెలంగాణలో తమకు ఎవరితో పొత్తులు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేసారు. అటు పవన్ తెలంగాణలో ఎన్నికల బరిలో నిలుస్తామని ప్రకటించారు. తొలుత గ్రేటర్ పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల్లో పొత్తుల పైన కీలక వ్యాఖ్యలు చేసారు. మీనాక్షి నటరాజన్ పైన జరిగిన కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీనాక్షి అంటే గిట్టనివారే ఈ పనిచేశారని, వారెవరో తెలంగాణ ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటేనే కంపు పార్టీ అని, ద్రోహుల పార్టీ వ్యవహారంలోకి తమను ఎందుకు లాగుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'వచ్చే ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోం. ఒంటరిగానే పోటీ చేస్తాం. ఘన విజయం సాధిస్తాం. ఒంటరి పోరాటమే కలిసొచ్చింది. భవిష్యత్తులోనూ అదే పరిస్థితి ఉంటుంది' అని కేటీఆర్ స్పష్టంచేశారు.



పాలనలో, హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్‌కు దారుణ పరాభవం తప్పదని పేర్కొన్నారు.

ఒంటరి షోరు.. అధికారం ఖాయం జారుడు బల్లపై ఉన్న కాంగ్రెస్ రోజురోజుకూ దిగజారుతున్నదని, రాబోయే ఎన్నికల్లో దక్కేది ముమ్మాటికీ మూడో స్థానమేనని చెప్పారు. బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని సర్వేలన్నీ ఘంటాపథంగా చెప్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రధాని మోదీ పన్నెండేండ్ల పాలనలో తెలంగాణకు నయాపైసా న్యాయం జరుగలేదని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నామినేషన్ తిరస్కరణ, డీలిమిటేషన్, రైతు డిస్కమ్ ఏర్పాటులో దాగి ఉన్న కుట్రలు, భూముల వేలం ముసుగులో సాగుతున్న అక్రమాలు, హైడ్రాను అడ్డుపెట్టుకొని సాగిస్తున్న విధ్వంసం, బీఆర్ఎస్‌లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ, సింగరేణిలో కుంభకోణాలు, ఆర్టీసీ విలీన ప్రక్రియలోని గందరగోళంపైనా స్పందించారు. కాంగ్రెస్‌లో పదవులు అమ్ముకొంటున్న తీరును ఎండగట్టారు. రేవంత్‌రెడ్డి చేసిన దుర్మార్గాలతో వచ్చే పదిహేను, ఇరువై ఏండ్ల వరకు కాంగ్రెస్‌ను మరచిపోవాల్సిందేనని సెటైర్లు వేశారు. కాంగ్రెస్‌లో డబ్బులిచ్చిన వారికే పదవులు వస్తున్నాయని ఆ పార్టీ నేత షబ్బీర్‌అలీ చెప్పింది ముమ్మాటికీ నిజమేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# 'అంతరగంగ' వాటర్ ఫాల్స్ చూసొద్దామా.. హైదరాబాద్ కు 20 కి.మీ. దూరంలోనే

తెలంగాణ ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉంది. వందల సంవత్సరాల క్రితం తెలంగాణను త్రిలింగ దేశంగా పిలిచేవారు. శాతవాహనుల కాలం నుంచి తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఆ తర్వాత కాకతీయులు, కుతుబ్ షాహీలు, నిజాం రాజులు తెలంగాణను పరిపాలించారు. ఎన్నో చారిత్రక కట్టడాలను నిర్మించారు. అలాగే తెలంగాణలో ఎన్నో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు ఉన్నాయి. ఇక తెలంగాణలో జలపాతాలు అనగానే కుంతల, బొగత జలపాతం, గాయత్రి, గుండాల, పొచ్చెర, భీముని పాదం, మల్లెల తీర్థం, రాయికల్, సప్తగుండాల జలపాతం, సబితం, సిర్నాపల్లి జలపాతాలు గుర్తుకువస్తాయి. కానీ హైదరాబాద్ కు అతి దగ్గరలోనే అంటే కేవలం 20 కి. మీ. దూరంలోనే అందమైన జలపాతం ఉందని మీకు తెలుసా.. వారం మొత్తం బిజీబిజీ గడిపిన నగరవాసులు వీకెండ్ లో అలా హాయిగా రిలాక్స్ అయ్యేందుకు ఈ ప్రదేశం బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. హైదరాబాద్ లోని ఎల్ బీ నగర్ నుంచి కేవలం 20 కి. మీ. దూరంలోనే ఉంది ఈ జలపాతం అదే అంతరగంగ వాటర్ ఫాల్స్.. ఈ జలపాతం కూడా పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. నగరవాసులు వీకెండ్ లో గంటలు గంటలు ప్రయాణించాల్సిన అవసరం లేకుండా కేవలం అరగంట లోనే ఇక్కడికి చేరుకోవచ్చు. ఈ జలపాతం.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని కావడిపల్లి గ్రామంలో ఎత్తయిన గుట్టల మధ్య దాగి ఉంది. ఈ గుట్టలన్నీ రాళ్లతో నిండి ఉంటాయి. ఈ రాళ్ల మధ్యలో నుంచి అంతరగంగ జలపాతం పొంగిపొర్లుతూ పర్యటకుల్ని ఆహ్వానిస్తోంది. రామోజీ ఫిల్మ్ సిటీకి అత్యంత దగ్గరగా ఉందీ అంతరగంగ జలపాతం.



అంతేకాదు ఈ జలపాతానికి సమీపంలోనే 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయం కూడా ఉంది. ఇక్కడకు వెళ్తే అటు ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి రమణీయమైన ప్రదేశంలో ఎంచక్కా గడపొచ్చు. మరోవైపు హైదరాబాద్ లో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయి. రానున్న రోజుల్లో వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉంది. దాంతో ఈ జలపాతం ఉప్పొంగుతూ మరింత అద్భుతంగా కనువిందు చేస్తుంది. ఈ జలపాతం సందర్శనకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉత్తమమైన సమయం.. అయితే కాస్త పొద్దున్నే వెళ్తే ఆ వాతావరణాన్ని ఎంజాయ్ చేసే అవకాశం ఉంది.ఇక ఈ ప్రాంతాలని చేరుకోవాలంటే ముందుగా.. ఎల్ బీ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెట్ చేరుకోవాలి. అక్కడి నుంచి కవాడిపల్లికి చేరుకోవాలి. అక్కడి నుంచి 2 కి. మీ. ప్రయాణం చేశాక గుట్టలు కనిపిస్తాయి. ఆ గుట్టల కిందే వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి. సుమారు 30 నిమిషాలపాటు ట్రెక్కింగ్ చేసిన తర్వాత అంతరగంగ జలపాతం దర్శనమిస్తుంది. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఓ సారి ట్రై చేయండి.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్..ఆ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్!




తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మార్పు జరగబోతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ సౌకర్యాన్ని ప్రైవేటు ఆసుపత్రులకు కూడా విస్తరించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమం ద్వారా రోగుల ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో సురక్షితంగా సేవ్ చేయబడి, ఎక్కడైనా సులభంగా యాక్సెస్ చేసుకోవచ్చు. కోటి మందికి పైగా ఆయుష్మాన్ భారత్ సంఖ్యలు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవుట్ పేషెంట్ విభాగంలో రోగులు ఆధార్ కార్డు ఆధారంగా ఆయుష్మాన్ భారత్ సంఖ్యను సృష్టించుకుంటున్నారు. ఈ ఖాతాలో వ్యక్తి బ్లడ్ గ్రూపు, గతంలో చేయించుకున్న శస్త్రచికిత్సలు, వైద్య పరీక్షలు, మందుల వివరాలు వంటి ముఖ్యమైన సమాచారం అందుబాటులో ఉంటుంది. తెలంగాణలో ఇప్పటికే సుమారు ఒక కోటి మందికి పైగా ఆయుష్మాన్ భారత్ సంఖ్యలు జారీ చేయబడ్డాయి. ప్రైవేట్ ఆస్పత్రులలోనూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఈ విధానాన్ని మరింత విస్తృతం చేసేందుకు ప్రైవేట్ ఆస్పత్రులలోనూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నమోదు చెయ్యాలని నిర్ణయం తీసుకుంది వైద్య ఆరోగ్య శాఖ. ఈ క్రమంలో మొదట యాదాద్రి-భువనగిరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నారు. కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ ఈ పనులను వేగంగా చేపట్టింది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో గణనీయమైన సంస్కరణలు సాధ్యమవుతాయని అధికారులు భావిస్తున్నారు. పైలట్ దశలో యాదాద్రి జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో నమోదు రోగుల సంఖ్య, వారికి అందించే సేవలు, నిర్వహించే పరీక్షల వివరాలు అన్నీ ప్రభుత్వానికి సులభంగా అందుతాయి. ఇది కృత్రిమ మేధ (AI) సాంకేతికతతో కలిసి పని చేస్తుంది కాబట్టి, ఆరోగ్య గణాంకాలు ఖచ్చితంగా విశ్లేషించవచ్చు. దీని వల్ల ఆరోగ్య సంబంధిత నిర్ణయాలు మరింత సమర్థవంతంగా తీసుకోవడానికి సహాయపడుతుంది. పైలట్ దశలో యాదాద్రి జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఫలితాలను అంచనా వేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రణాళిక. ఆధార్ నంబర్ నమోదు చేసి మిగతా వివరాలు జోడించగానే ఆభా సంఖ్య ఒక్కో రోగి ఆయుష్మాన్ భారత్ సంఖ్య నమోదు చేయగానే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు సుమారు రూ.20 చొప్పున చెల్లింపు చేస్తోంది. ఆభా యాప్ ద్వారా ప్రతి వ్యక్తి స్వయంగా తన ఖాతాను సృష్టించుకోవచ్చు. ఆధార్ నంబర్ నమోదు చేసి మిగతా వివరాలు జోడించగానే ఆభా సంఖ్య వస్తుంది. ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఈ సంఖ్యను చెబితే మొత్తం ఆరోగ్య రికార్డు తక్షణం అందుబాటులోకి వస్తుంది. ఇది రోగులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. రోగుల

ఆరోగ్య డేటా ఉండటం వల్ల వైద్యులు మెరుగైన చికిత్స ఈ కార్యక్రమం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రైవేటు ఆసుపత్రుల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కూడా మరింత సమర్థవంతంగా అమలు అవుతుంది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనుమతులు తీసుకోవడం సులభం అవుతుంది. రోగుల ఆరోగ్య డేటా ఉండటం వల్ల వైద్యులు మెరుగైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా గత చరిత్ర తెలిసి ఉండటం ప్రాణాలను కాపాడడంలో సహాయపడుతుంది. ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం ఈ చొరవ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా ఆభా అమలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ మరింత ముందుకు వెళ్తోందని చెప్పవచ్చు. డిజిటల్ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ పథకం పూర్తి స్థాయిలో అమలైతే తెలంగాణ ఆరోగ్య రంగంలో ఒక మైలురాయి అవుతుంది.

# మన్నెంకొండ దేవస్థాన సూపరింటెండెంట్ నిత్యానంద చారికి ఈవో గ్రేడ్-1గా పదోన్నతి

మహబూబ్‌నగర్, ప్రతినిధి :



మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మన్నెంకొండ దేవస్థానంలో సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న నిత్యానంద చారికి ప్రభుత్వం ఈవో (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) గ్రేడ్-1 హోదాను ప్రకటించింది. 1993 సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్గా దేవస్థాన సేవలో చేరిన నిత్యానంద చారి, తన కృషి, అంకితభావం, నిబద్ధతతో వివిధ హోదాల్లో సమర్థవంతంగా సేవలందిస్తూ ఈ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. కౌకుంట్ల గ్రామానికి చెందిన ఆయన, సహదేవ్ చారి కుమారుడు. ప్రభుత్వం ఈవో గ్రేడ్-1గా పదోన్నతి ప్రకటించడంతో మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ మధుసూదన్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తో పాటు ఆలయ సిబ్బంది నిత్యానంద చారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలందించడంలో విశేష కృషి చేసిన నిత్యానంద చారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదోన్నతులు పొంది, దేవాదాయ శాఖలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆలయ సిబ్బంది, భక్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పందించిన నిత్యానంద చారి, తనకు లభించిన ఈ పదోన్నతి పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా తనతో కలిసి పనిచేసిన ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి, తోటి ఉద్యోగుల సిబ్బందికి అందరి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకోగలిగానని పేర్కొన్నారు. తనను ఘనంగా సత్కరించి అభినందించిన చైర్మన్ మధుసూదన్ కుమార్, ఈవో శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మరియు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పర్యాటక రంగానికి సరికొత్త హంగులు..

## తొలి దశలో 8 ప్రాంతాలకు మాస్టర్ ప్లాన్లు



తెలంగాణ రాష్ట్ర నూతన పర్యాటక విధానంలో భాగంగా తొలి దశలో ఎంపిక చేసిన ఎనిమిది ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర మాస్టర్ ప్లాన్లను రూపొందించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన ఉన్నతాధికారులు, ఆర్కిటెక్ట్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రకృతి, ఆధ్యాత్మికత, సాహస క్రీడల కలబోతగా స్లో టూరిజంను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. భువనగిరి, సోమశిల ప్రాంతాలను ప్రధాన పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా నిలిపేందుకు ప్రభుత్వం సరికొత్త అడుగులు వేస్తోంది. రాష్ట్ర నూతన పర్యాటక విధానంలో భాగంగా.. తొలి విడతలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎనిమిది ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ఎంపిక చేసి, వాటిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ ప్రాంతాల సర్వాంగ సుందరీకరణ, పర్యాటక వసతుల కల్పన కోసం అత్యున్నత ప్రమాణాలతో కూడిన సమగ్ర మాస్టర్ ప్లాన్లు రూపొందించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, ప్రముఖ ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్లతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రతిపాదనలు ఉండాలని స్పష్టం చేశారు. కేవలం సందర్శించి వెళ్ళిపోవడం కాకుండా, పర్యాటకులు అక్కడే ఉండి ఆస్వాదించేలా ప్రకృతి, వారసత్వం, ఆధ్యాత్మికత, సాహస క్రీడల కలబోతతో కూడిన స్లో టూరిజంను పెద్దపీట




వేయాలని సూచించారు. పర్యాటకులకు సరికొత్త, అపురూపమైన అనుభూతులను అందించేందుకు వీలుగా రాష్ట్రంలో ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లు, ఆకాశ మార్గంలో నడిచే స్కైవాక్‌లు, అడ్వెంచర్ యాక్టివిటీలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శన శాలలు, ప్రకృతి ఆధారిత విడిది కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్కిటెక్ట్‌లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని చారిత్రాత్మక భువనగిరి ఖిల్లాను దేశంలోనే అత్యుత్తమ హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజం కేంద్రంగా మార్చడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి పేర్కొన్నారు. రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి క్రీడలకు ఇక్కడ అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల కృష్ణానది బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని అద్భుతమైన పర్యాటక స్పాట్‌గా మార్చాలని ఆదేశించారు. సోమశిలలో విలాసవంతమైన క్రూయిజ్ టూరిజం, ఉత్సాహభరితమైన జలక్రీడలు, కొండలపై ట్రెక్కింగ్ మార్గాలు, నదీ అందాలను వీక్షించేందుకు ఎత్తయిన వ్యూ పాయింట్లు, ఎకో టూరిజం ప్రాజెక్టులతో పాటు పెళ్ళిళ్లకు వేదికగా నిలిచేలా వెడ్డింగ్ డెస్టినేషన్‌లకు అభివృద్ధి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నూతన మాస్టర్ ప్లాన్లతో రాష్ట్ర పర్యాటక రంగ స్వరూపమే మారబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





# రైతులకు సీఎం విజ్ఞప్తి

# ఈ వానాకాలం సాగుపై కీలక సూచనలు



మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, వ్యవసాయ శాఖ ఇచ్చే ముందస్తు సూచనలను పాటిస్తూ అన్నదాతలు వానాకాలం సాగుకు సిద్ధం కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో, రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక లాభాలు సాధించాలంటే సాంప్రదాయ పద్ధతుల్లో మార్పులు రావలసిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. రైతులకు సాగు కాలం ప్రారంభాన్ని సూచించే మృగశిర కార్తెను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉభయ కుశలోపరి అన్నదాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తొలకరి పలకరింపుతో సాగు పనులు ఊపందుకోవాలని, ఈ వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సీజన్ రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని సీఎం కోరారు. ఒకే రకం పంటలతో నష్టాలు.. ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి! ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులు నిరంతరం ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల ఎదురవుతున్న నష్టాలను గుర్తుచేశారు. ఒకే పంటను ఏళ్ల తరబడి వేయడం వల్ల భూమిలో సహజ సిద్ధమైన పోషకాలు తగ్గిపోయి, నేల సారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, దీనివల్ల పంటలకు తెగుళ్ల సమస్యలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పప్పుధాన్యాలు, వేరుసెనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటల సాగు తగ్గడం వల్ల వాటిని ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. వ్యవసాయ శాఖ సలహాలు తప్పనిసరి.. ఇలాంటి సవాళ్లను అధిగమించడానికి పంటల మార్పిడి ఏకైక మార్గమని సీఎం స్పష్టం చేశారు. స్థానిక నేలల స్వభావం, నీటి లభ్యతను బట్టి ఏ పంటలు వేయాలో వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలను రైతులు ఖచ్చితంగా పాటించాలని కోరారు. తక్కువ నీటితో, ఎక్కువ దిగుబడిని ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా, నేల సారం పెరిగి రైతులకు మంచి లాభాలు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ ఆపరేషన్ తెలంగాణ షురూ, కొత్త ఫార్ములా..!!



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. హర్యానా.. పశ్చిమ బెంగాల్ లో అధికారం దక్కించుకున్న బీజేపీ ఇక, తెలంగాణలోనూ పాగా వేయాలని భావిస్తోంది. ఇందు కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రారంభించింది. ప్రతీ ఇంటికి బీజేపీ నినాదంతో... పార్టీ కేడర్ కు బాధ్యతలు అప్పగిస్తోంది. ఈ మేరకు ఈ నెలాఖరులో రాష్ట్ర నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఇక.. నుంచి ముఖ్య నేతలు తరచూ తెలంగాణలో పర్యటించేలా ప్లాన్ సిద్దం చేస్తున్నారు. తెలంగాణలో బీజేపీ సైలెంట్ ఆపరేషన్ ప్రారంభించింది. హర్యానా, పశ్చిమ బెంగాల్ తరహాలోనే పార్టీలోని ఎంపిక చేసిన నేతలకు తెలంగాణ బాధ్యతలను అప్పగిస్తోంది. హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి తమ ప్రణాళికలను అమలు చేసేందుకు సిద్దం అవుతోంది. ముందుగా గ్రేటర్ లో సత్తా చాటుతూ.. క్రమేణా జిల్లాల వారీగా పట్టు సాధించేలా ప్రణాళికలను అమలు చేస్తోంది. అందు లో భాగంగా ప్రతీ ఇంటికి పార్టీని తీసుకెళ్లేందుకు క్లస్టర్ల వారీగా నేతలను మొహరిస్తోంది. వచ్చే రెండేళ్ల కాలంలో ప్రతీ ఓటరుకు చేరువ కావాలని దిశా నిర్దేశం చేస్తోంది. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఉందని.. బీఆర్ఎస్ కంటే బీజేపీ మెరుగైన ఆప్షన్ గా వివరించాలని నిర్ణయించింది. గతంలో బీజేపీ దుబ్బాక, హుజూరాబాద్‌లతో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన హైపర్ లోకల్ గ్రౌండ్ స్ట్రాటజీ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు సిద్దం అవుతోంది. తెలంగాణలో కొత్త ఫార్ములాతో ముందుకు అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే ముందుగానే ప్రత్యర్థుల వ్యూహాలకు చిక్కకుండా, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్ పునాదులను కదిలించేలా బీజేపీ మాస్టర్ ప్లాన్ సిద్దం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యం గా న్యూట్రల్ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఎలాంటి హంగామా లేకుండా గ్రామాల్లో చొచ్చుకొని పోవాలని ఇప్పటికే కేడర్ కు నిర్దేశం చేసారు. సామాజిక వర్గాల వారీగా బాధ్యతలను ఎంపిక చేసి కేటాయిస్తున్నారు. సోషల్ ఇంజనీరింగ్ లో పొరపాట్లు లేకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త టీంలు రంగంలోకి దిగుతున్నాయి. బీసీ నినాదంతో గత ఎన్నికల్లో బీజేపీ ముందుకు వెళ్లినా..లక్ష్యం చేరలేదు. దీంతో.. ఈ సారి బీసీ వర్గాలకే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. బలమైన బీసీ సామాజిక వర్గాలైన మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలతో చర్చలు జరుపుతోంది. సోషల్ మీడియాను బలంగా వాడుకొని ఓటర్లతో మమేకం అయ్యే విధంగా బీజేపీ కొత్త వ్యూహాలను పార్టీ నేతలకు నిర్దేశించేందుకు సిద్దమైంది. వచ్చే నెల నుంచి బీజేపీ ముఖ్య నేతలు తెలంగాణలో వరుసగా పర్యటనలు చేయనున్నారు. దీంతో.. బీజేపీ ప్లాన్లు ఎంత వరకు వర్కవుట్ అవుతాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# రాహుల్ గాంధీని కలిశాక మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు!




తెలంగాణ రాజకీయాల్లో త్వరలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతుంది అన్న వార్త రాజకీయవర్గాలలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు మాట్లాడుతూ ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు అందరూ మంత్రి పదవికి అర్హులేనని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, అయితే మంత్రివర్గంలో స్థానాలు చాలా పరిమితంగా ఉన్నాయని గుర్తు చేశారు. మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం తెలంగాణలో మంత్రుల సంఖ్య 17 మాత్రమే ఉండాలని, దీనిని దాటి విస్తరించడం సాధ్యం కాదని వివరించారు. కేవలం రెండు ఖాళీలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, పార్టీలో సీనియారిటీ, నిబద్ధత వంటి అనేక కారకాలు పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎవరైనా హైకమాండ్ ను కలవొచ్చు అన్న రేవంత్ రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో జరిగిన భేటీ గురించి కూడా ప్రస్తావించారు. మంత్రివర్గ విస్తరణ అంశంపై రాహుల్‌తో ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టం చేశారు. పార్టీ నేతలు ఎవరైనా హైకమాండ్‌ను కలవడానికి పూర్తి స్వేచ్ఛ ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా మంత్రివర్గం పూర్తి స్థాయిలో విస్తరించకపోవడం పార్టీలో ఆసక్తికర చర్చలకు దారితీసింది. క్యాబినెట్ బెర్త్ కోసం ఢిల్లీలో లాబీయింగ్ ప్రస్తుతం కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేయాలని అనేక మంది ఎమ్మెల్యేలు ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. కొంతమంది ప్రస్తుత మంత్రులను తప్పించి కొత్త వారిని చేర్చాలనే చర్చ జరుగుతున్నట్టు ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుత మంత్రుల్లో అసంతృప్తి, ఆశావహులైన ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ నెలకొంది. రేవంత్ రాహుల్ గాంధీని కలవటంతో క్యాబినెట్ విస్తరణపై కొత్త ఊహాగానాలు నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఆ తర్వాత రాహుల్ గాంధీతో సమావేశమై రాష్ట్ర పరిస్థితులను వివరించారు. ఈ పర్యటన కేబినెట్ విస్తరణకు సంబంధించి కొత్త ఊహాగానాలకు కారణం అయ్యింది.

# బిర్సా ముండా “ధర్తి ఆబా” (భూమి తండ్రి) కథ

## 25 ఏళ్ల యువకుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎందుకు భయపెట్టాడు?

1875 నవంబర్ 15 నేటి జార్ఖండ్‌లోని ఒక చిన్న గిరిజన గ్రామంలో ఓ బాలుడు జన్మించాడు. అతని పేరు లిబిర్సా ముండాలి. అతను పుట్టేసరికి గిరిజనుల పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బ్రిటిష్ ప్రభుత్వం, జమీందారులు, వడ్డీ వ్యాపారులు కబ్జా చేయడం ప్రారంభించారు.అడవిలో వేటాడే హక్కు లేదు... చెట్లు కొట్టే హక్కు లేదు... తమ సొంత భూమిపై కూడా స్వేచ్ఛ లేదు. గిరిజనులు తమ నేలలోనే వరాయివారిగా మారిపోయారు.ఈ అన్యాయాన్ని చిన్నప్పటి నుంచే చూస్తూ పెరిగాడు బిర్సా. అతను చదువుకున్నాడు... ప్రజల బాధలను అర్థం చేసుకున్నాడు. ఒక ప్రశ్న అతన్ని వెంటాడేది. మన భూమిపై మనకే హక్కు లేకపోతే స్వేచ్ఛ ఎక్కడ 20 ఏళ్ల వయసు రాకముందే అతను గిరిజన యువతను సంఘటితం చేయడం ప్రారంభించాడు. గ్రామాలు తిరిగాడు... ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడు... బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడు. కొద్ది కాలంలోనే వేలాది మంది అతని వెనుక నిలబడ్డారు. ప్రజలు ప్రేమగా అతన్ని లి”ధర్తి ఆబా” (భూమి తండ్రి) అని పిలవడం ప్రారంభించారు. 1899లో బిర్సా ముండా “ఉల్గులాన్” (మహా తిరుగుబాటు) ప్రారంభించాడు. ఆ ఉద్యమం ఒక్కసారిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కుదిపేసింది. వేలాది మంది గిరిజనులు అతని నాయకత్వంలో పోరాటం చేశారు. బ్రిటిష్ అధికారులు ఒక 25 ఏళ్ల యువకుడి పేరే వింటే భయపడే పరిస్థితి వచ్చింది. చివరకు 1900లో బ్రిటిష్ ప్రభుత్వం అతన్ని అరెస్టు చేసింది. రాంచీ జైలులో నిర్బంధించింది. అదే సంవత్సరం జూన్ 9న. కేవలం 25



ఏళ్ల వయసులోనే బిర్సా ముండా మరణించాడు. అతని మరణం ఒక మనిషి ముగింపు కావచ్చు. కానీ ఒక ఉద్యమం ముగింపు కాలేదు. అతని పోరాటం ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం గిరిజన భూముల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సి వచ్చింది. ఈరోజు కూడా కోట్లాది గిరిజనులు బిర్సా ముండాను దేవుడిలా గౌరవిస్తారు. ఎందుకంటే... అతను అధికారాల కోసం పోరాడలేదు...

అతను తన ప్రజల “జల్ -- జంగల్ -- జమీన్” (నీరు -- అడవి -- భూమి) కోసం పోరాడాడు.

25 ఏళ్ల జీవితమే... కానీ శతాబ్దాల పాటు గుర్తుండిపోయే చరిత్ర.“వయసు ఎంత అనేది కాదు... మీరు దేనికోసం నిలబడ్డారనేదే చరిత్ర గుర్తుంచుకుంటుంది.”

# రాణి గైడిన్ల్యూ -- నాగాలాండ్ వీరవనిత కథ



16 ఏళ్ల అమ్మాయి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎందుకు భయపెట్టింది 1915 జనవరి 26 నేటి మణిపూర్ రాష్ట్రంలోని ఒక చిన్న గిరిజన గ్రామంలో ఓ బాలిక జన్మించింది. ఆమె పేరు లిరాణి గైడిన్ల్యూలి. ఆమె చిన్నతనంలోనే బ్రిటిష్ పాలన కారణంగా తమ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసింది. గ్రామాలపై నియంత్రణ. ప్రజలపై పన్నుల భారం. సాంప్రదాయ జీవన విధానాలపై జోక్యం. ఇవన్నీ ఆమెను ఆలోచింపజేశాయి. కేవలం 13 ఏళ్ల వయసులోనే ఆమె తన బంధువు మరియు గిరిజన నాయకుడు లిజాడోనాంగ్లి నేతృత్వంలోని ఉద్యమంలో చేరింది. ఆ ఉద్యమం లక్ష్యం ఒక్కటే. మన ప్రజలు స్వేచ్ఛగా జీవించాలి." కానీ బ్రిటిష్ ప్రభుత్వం ఆ ఉద్యమాన్ని ప్రమాదంగా భావించింది. 1931లో జాడోనాంగ్‌ను ఉరితీసింది. ఆ సమయంలో గైడిన్ల్యూ వయసు కేవలం 16 సంవత్సరాలు. చాలామంది భయపడ్డారు... చాలామంది వెనక్కి తగ్గారు. కానీ గైడిన్ల్యూ మాత్రం పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించుకుంది. 16 ఏళ్ల వయసులోనే వేలాది మంది గిరిజన యువతకు నాయకత్వం వహించింది. అడవుల్లో తిరిగింది...గ్రామాలను సంఘటితం చేసింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించింది. కొద్ది కాలంలోనే ఆమె పేరు బ్రిటిష్ అధికారులకు తలనొప్పిగా మారింది. ఆమెను పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలను పంపించారు. చివరకు 1932లో ఆమెను అరెస్టు చేశారు. అప్పుడు ఆమె వయసు కేవలం 17 సంవత్సరాలు. ఆమెకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. యువతులు చదువుకునే వయసులో. ఆమె జైలు గదుల్లో తన జీవితాన్ని గడిపింది. కానీ ఆమె సంకల్పాన్ని ఎవరూ బంధించలేకపోయారు. 1937లో జైలులో ఉన్న ఆమెను కలిసినబలి ఆమె ధైర్యానికి ముగ్ధుడయ్యాడు. అప్పుడే ఆయన ఆమెను ప్రేమగా...'రాణి" అని పిలిచాడు. ఆ పేరు అప్పటి నుంచి చరిత్రలో నిలిచిపోయింది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆమె విడుదలైంది. దాదాపు 15 సంవత్సరాల జైలు జీవితం తర్వాత కూడా ఆమె తన ప్రజల అభివృద్ధి కోసం పనిచేసింది. భారత ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి అనేక పురస్కారాలతో సత్కరించింది. ఒక చిన్న గిరిజన గ్రామంలో పుట్టిన బాలిక. 17 ఏళ్ల వయసులో జైలుకు వెళ్లిన యువతి. చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన వీరవనితగా మారింది. ఆమె కథ మనకు ఒక గొప్ప పాఠం చెబుతుంది.."ధైర్యానికి వయసుతో సంబంధం లేదు. న్యాయం కోసం నిలబడే మనసు ఉంటే చాలు.' ఒక 16 ఏళ్ల అమ్మాయి బ్రిటిష్ ప్రభుత్వాన్ని సవాలు చేసింది..అందుకే నేడు కూడా ఆమెను భారతదేశం గర్వంగా గుర్తుంచుకుంటోంది.

# మీ రోజువారీ పనులకు టైమ్ సరిపోతుందా?


టైమ్ చాలా విలువైనది. దీనిని కుదించడానికి కాని, పొడిగించడానికి కాని సాధ్యంకాదు. రోజుకి 24 గంటలు అంటే 1,440నిమిషాల కాలం మన ఆధీనంలో వుంటుంది. ఎవరు ఏ పనిచేసినా ఈ సమయంలోనే చేయాలి. ఈ కాలాన్ని సద్వినియోగం చేసుకోగలిగిన వారే జీవితంలో పైకి రాగులుగుతారు. జీవితంలో పైకి రావాలనుకునే ప్రతిఒక్కరూ కాలాన్ని జాగ్రత్తగా, తగిన విధంగా వినియోగించుకోవాలి. చాలామంది తమకు రోజుకి 24 గంటలు సరిపోవడంలేదని, మరో రెండు, మూడు గంటలు పెరిగితే బాగుంటుందని అంటుంటారు. నిజం చెప్పాలంటే అలా మాట్లాడే వారికి సమయం విలువ తెలియదని, వున్న సమయాన్న సక్రమంగా వినియోగించు కోవడం చేతగాదని చెప్పవచ్చు. రోజులో 24 గంటల సమయం చాలడంలేదని బాధపడేవారు రోజులో తాము చేస్తున్న పనులు ఏమిటి? వాటికి ఎంత సమయం పడుతుంది? అనే విషయాలను సమీక్షించుకోవడం అవసరం. కొంతమంది కనీస క్రమశిక్షణ లేకుండా ప్రవర్తిస్తుంటారు. కళ్ళజోడు, ఇంటితాళం చెవి, పెనన్ను వంటి నిత్యావసర పరికరాలు, వస్తువులను ఎక్కడో పడేసి, వాటి అవసరం వచ్చినప్పుడు మాత్రం గంటల కొద్దీ సమయం వృధా చేస్తుంటారు. మరికొందరు చేయవలసిన పనులపై ఏకాగ్రత లేకుండా ఇతరులతో ఉబుసుపోని కబుర్లు చెబుతూ లేదా నిమిషాలలో పూర్తి కావలసిన పనికి అరగంట పడుతుంది.

ఇలాంటి విషయాలు గమనించకుండా టైమ్ సరిపోవడంలేదని చెబుతుంటారు. అందువల్ల సమయం వృధా కాకుండా మన రోజువారీ పనులు ఒక క్రమపద్ధతిలో జరిగే విధంగా నిర్ధిష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలి. ఈ ప్రణాళిక తయారుచేసుకునే సమయంలో మందుగా సమీక్షించుకున్న ప్రకారం ఎక్కడ సమయం వృధా అవుతున్నదో గుర్తుంచుకోవాలి. గంటల తరబడి టెలివిజన్ చూడడం, అనవసరంగా ఇతరులతో కబుర్లు చెప్పడం లేదా వినడం వంటి కారణాల వల్ల కూడా చేయవలసిన పనులకు సమయం చాలకుండా పోతుంది. కనుక టైమ్ చాలడంలేదని బాధపడేవారు ఈ అంశాలను కూడా గమనించాలి. సమయం వృధా కాకుండా వుండడం కోసం తాళంచెవి, కళ్ళజోడు, పెన్నువంటి నిత్యావసర వస్తువులు ఎప్పుడూ ఒకేచోట కుటుంబ సభ్యులందరికీ తెలిసే విధంగా పెట్టుకోవాలి. అదేవిధంగా వంట గదిలో సరకులు కూడా అందుబాటులో వుంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువుల ఫోన్ నెంబర్లు, చిరునామాలు కనిపించక చాలా టైమ్ వృధా చేస్తుంటారు. చిరునామాలు, టెలిఫోన్ నెంబర్లు,



బ్యాంక్ అకౌంట్ నెంబర్లు కూడా నమోదు చేసుకోవాలి. అలాచేయడంవల్ల టైమ్ వృధాకాకుండా వుంటుంది. కొన్నిరకాల పనులు ఇతరులతో ముడిపడి వుంటాయి. ఇటువంటి పనులు అనుకొన్న రోజుకు లేదా సమయానికి పూర్తికాకపోవచ్చు. అందువల్ల మరుసటి రోజున చేయవలసిన పనులలో మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతుకాకుండా మనం రోజూ నిర్వహించే పనులకు వ్యవధి తక్కువగా వుండి మానసికంగా ఒత్తిడి గురయ్యే పరిస్థితి వుండకూడదు. రోజువారీ పనులను తక్కువ వ్యవధిలో పూర్తి చేయాలనుకోవడం వల్ల కొంత టైమ్ కలసివచ్చినా మానసిక వత్తిడివల్ల కలిగే నష్టం ఎక్కువగా వుంటుంది. ప్రతిరోజు ఎన్ని పనులు చేసుకున్నా భోజన, టీ, కాఫీ, విరామ సమయాలను కుదించుకోవడం మంచిదికాదు. ఈ సమయాలను కుదించుకోవడం వల్ల మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం వుంటుంది. ఆ ప్రభావం ఇతర పనులపై పడుతుంది. అదేవిధంగా రోజూ సాయంత్రం టి.వి. చూడడానికి లేదా మంచి సంగీతం వినడానికి కూడా సమయం కేటాయించాలి. ఆదివారంతో పాటు ఇతర సెలవు దినాల్లో మిగిలిపోయిన ఇంటి పనులు చేసుకున్నా సాయంత్రం వేళ సరదాగా సినిమాకి, స్నేహితుల ఇంటికి వెళ్ళి హాయిగా గడపడానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. లేకపోతే జీవితం బోరుగా, విసుగుగా అనిపిస్తుంది.

# 120 ఏళ్ల తర్వాత సూర్యగ్రహణం



నింగిలో జరిగే అత్యంత అరుదైన ఖగోళ అద్భుతాన్ని కళ్లారా వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులు, అంతరిక్ష ప్రేమికులు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది (ఆగస్టు 2026) సంభవించబోయే సంపూర్ణ సూర్యగ్రహణం పర్యాటక రంగాన్ని ఊపేస్తోంది. ముఖ్యంగా గ్రహణం స్పష్టంగా కనిపించే స్పెయిన్, ఐస్‌లాండ్ దేశాలకు పర్యాటకులు భారీగా పోటెత్తుతున్నారు.

స్పెయిన్ ప్రధాన భూభాగంలో దాదాపు 120 ఏళ్ల తర్వాత కనిపిస్తున్న మొదటి సంపూర్ణ సూర్యగ్రహణం ఇదే కావడంతో ఈ ప్రాంతాలకు విమాన బుకింగ్స్ ఒక్కసారిగా రికార్డు స్థాయిలో పెరిగాయి. ప్రముఖ ట్రావెల్ డేటా ప్లాట్‌ఫారమ్ 'అమడ్యూస్' (ూమిఖఽవబం) వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం.. గత ఏడాది (2025) ఆగస్టుతో పోలిస్తే ఈసారి స్పెయిన్, ఐస్‌లాండ్ దేశాలకు విమాన ప్రయాణాల డిమాండ్ ఏకంగా 25 శాతం పెరిగింది. హోటల్ గదుల రేట్లు 36% పైకి! గ్రహణం కనిపించే రూట్‌లో ఉన్న నగరాల్లో పర్యాటక సందడి ముందే మొదలైంది. ఆగస్టు 7 నుంచి 12వ తేదీల మధ్య విమాన టిక్కెట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. పర్యాటకుల రాకతో స్పెయిన్, ఐస్‌లాండ్ అంతటా హోటళ్లలో గదుల లభ్యత గత ఏడాదితో పోలిస్తే 16 శాతం పెరిగింది. డిమాండ్ విపరీతంగా పెరగడంతో హోటళ్లు కూడా రేట్లను భారీగా పెంచేశాయి. హోటళ్ల సగటు రోజువారీ ధర ఏకంగా 36 శాతం పెరిగినప్పటికీ, పర్యాటకులు వెనకాడకుండా రూములను బుక్ చేసుకుంటుండటం విశేషం. బిల్‌బావో నగరంలో 366% బుకింగ్స్ సంచలనం గ్రహణం అత్యంత స్పష్టంగా కనిపించే స్పెయిన్‌లోని కొన్ని నగరాలకు పర్యాటకులు క్యూ కడుతున్నారు. ఈ రేసులో స్పెయిన్‌లోని 'బిల్‌బావో' నగరం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాదితో పోలిస్తే ఇక్కడికి బుకింగ్స్ ఏకంగా 366 శాతం పెరిగాయి. దీని తర్వాత అస్టురియాస్ నగరానికి 292 శాతం, వాలెన్సియా నగరానికి 137 శాతం చొప్పున బుకింగ్స్ పెరిగాయి. ఈ గ్రహణాన్ని చూడటానికి కేవలం స్థానికులే కాదు.. అమెరికా, జపాన్, అర్జెంటీనా, కెనడా వంటి సుదూర దేశాల నుంచి కూడా లక్షలాది మంది పర్యాటకులు వస్తుండటం విశేషం.

షార్ట్ ట్రిప్స్, సోలో ట్రావెల్‌కు ఫుల్ క్రేజ్ తాజా ట్రావెల్ ట్రెండ్స్ ప్రకారం పర్యాటకులు కేవలం ఈ గ్రహణం కోసమే ప్రత్యేకంగా ప్లాన్ చేసుకుని వస్తున్నారు. ఒకటి నుంచి ఐదు రోజుల లోపు ఉండే 'షార్ట్ స్టే' ట్రిప్స్ గత ఏడాదితో పోలిస్తే 57 శాతం పెరిగాయి. అలాగే ఒంటరిగా ప్రయాణించే వారి సంఖ్య కూడా 48 శాతం పెరిగింది. ఎలాంటి తోడు లేకుండా ఈ ఖగోళ వింతను అనుభవించాలనుకునే వారి సంఖ్య పెరుగుతోందని ఈ డేటా చెబుతోంది. మరోవైపు జంటగా వచ్చే వారి బుకింగ్స్ కూడా 18 శాతం పెరిగాయి. ముందే హింట్ ఇచ్చిన 'చంద్రగ్రహణాలు' ఖగోళ సంఘటనలపై పర్యాటకుల్లో ఉన్న క్రేజ్ ఈనాటిది కాదు. గత ఏడాది (సెప్టెంబర్ 2025)లో వచ్చిన సంపూర్ణ చంద్రగ్రహణం (బ్లడ్ మూన్), అలాగే ఈ ఏడాది (మార్చి 2026)లో ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా ప్రాంతాల్లో కనిపించిన చంద్రగ్రహణం సమయంలోనూ ఇదే తరహాలో బుకింగ్స్ ఒక్కసారిగా పెరిగాయి. రాబోయే ఆగస్టు 12న సంభవించే సూర్యగ్రహణ రూట్‌లో బార్సిలోనా, మాడ్రిడ్, శాంతందర్, ఇబిజా, రెక్జావిక్ వంటి కీలక నగరాలు ఉన్నందున, రాగల రోజుల్లో పర్యాటక రంగం మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# శ్రీవారి భక్తులకు అలర్ట్.. సెప్టెంబర్ దర్శన కోటా విడుదల



తిరుమల, సెప్టెంబర్ నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, వసతి గదుల కోటాల విడుదల షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ప్రకటించింది. శ్రీవారి దర్శనం కోసం ముందస్తుగా ప్రణాళికలు వేసుకునే భక్తులు నిర్ణీత తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ సూచించింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవలకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను జూన్ 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవల కోసం ఎలక్ట్రానిక్ డిప్‌లో పాల్గొనదలచిన భక్తులు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఎంపికైన భక్తులు జూన్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు చెల్లింపులు పూర్తి చేస్తే టికెట్లు మంజూరు అవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల టికెట్లను జూన్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచనున్నారు.

అలాగే అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను జూన్ 23న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తుల కోసం ప్రత్యేక ఉచిత దర్శన టోకెన్ల కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు.

సెప్టెంబర్ నెల ప్రత్యేక ప్రవేశ దర్శన రూ.300 టికెట్ల కోటాను జూన్ 24న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తుండగా, తిరుమల, తిరుపతిలోని వసతి గదుల కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. భక్తులు దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, వసతి గదుల బుకింగ్ కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ అయిన టీటీడీ అధికారిక వెబ్‌సైట్ (https://ttdevasthanams.ap.gov.in) ను మాత్రమే వినియోగించాలని అధికారులు సూచించారు. నకిలీ వెబ్‌సైట్లు, మధ్యవర్తులను నమ్మవద్దని హెచ్చరించారు.

# 700 సంవత్సరాల చరిత్ర గల పిల్లల మర్రి

మహబుబ్‌నగర్‌లోని పిల్లలమర్రి రాష్ట్రంలోనే ఏడు శతాబ్దాల చరిత్ర కలిగిన ఏకయిక మహ వటవృక్షం పురాతనమైన పిల్లలమర్రి, ప్రపంచంలోనే అతి పెద్దదై గిన్నిస్ రికార్డులో పేరు నమోదు చేసుకున్నది. మహబుబ్‌నగర్‌లో వెలసిన పిల్లల మర్రి దేశంలోనే నాల్గవ అతిపెద్ద మర్రిచెట్టు, మహబుబ్‌నగర్ అంటేనే కరువు, ఆకలి,




వలసలకు నిలయమైన జిల్లా అని పేరు పడినప్పటికి సాంస్కృతిక పరంగా కుడా జిల్లా తనదయిన ముద్రను సొంతం చేసుకుంది. మహబుబ్‌నగర్ అనగా ప్రసిద్ధి గాంచిన పిల్లలమర్రి గుర్తుకు రావడం సహజం. జిల్లా కేంద్రానికి మూడు కిలో మీటర్ల దూరంలో గల పిల్లలమర్రి మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో విస్తరించింది. దాదాపు 700 సంవత్సారాల చరిత్ర గల అతి పురాతనమైన పిల్లల మర్రిని గతంలో పీర్లమర్రిగా పిలిచేవారు. 700 సంవత్సారాల వయసున్న గల ఈ మహా వటవృక్షాన్ని ఇచ్చు వృక్షం అని



కూడ అంటారు. దీని మొదలును తాకి ఏదయిన కోరిక కోరుకుంటే సిద్దిస్తుందనే నమ్మకం చాలా మందిలో ఉంది. అందుకే దీనిని కోరికలు తీర్చే కల్పవృక్షంగా పర్యాటకులు భావిస్తారు. ప్రస్తుతం పిల్లలమర్రి ఐదు విభాగాల సారథ్యంలో సంరక్షించబడుతోంది. అటవి, పురావస్తుశాఖ, మత్స్య, హర్టికల్చర్, టూరిజం శాఖల వారు ఇక్కడ తమకు సంబంధించిన శిల్ప విగ్రహాలు, హర్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ గార్డెన్, టూరిజం శాఖ ఆధ్వర్యంలో జలవిహార కేంద్రాలు రెండు చోట్లను ఏర్పాటు చేశారు. పిల్లలమర్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ది చేయాలనే సంకల్పంతో 1976 లో అప్పటి కలెక్టర్ కాశీ పాండ్యన్ ఈ స్థలం ప్రాధాన్యతను గురించి పిక్‌నిక్ కేంద్రంగా అభివృద్ది పర్చడానికి విశేష కృషి చేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో లభ్యమయిన పురాతన శిల్పాలను ఇక్కడి మ్యూజియంలో భద్రపరిచారు. నైజాం పాలకులు వాడిన వంట పాత్రలు, తదితర వస్తువులు ప్రదర్శన శాలలో ఏర్పాటు చేశారు. 1976లో ఇక్కడ ఏర్పాటు చేసిన పురావస్తు మ్యూజియాన్ని అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించారు. ఈ మ్యూజియానికి తిక్కనశాల అని నామకరణం చేశారు. రాష్ట్రాల ప్రజలు ఈ పిల్లలమర్రిని సందర్శించేందుకు తరలివస్తారు .1986లో ఇక్కడ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దీనిని అప్పటి జిల్లా కలెక్టర్ శామ్యూల్ ప్రారంభించారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు మ్యూజియంను ఏర్పాటు చేశారు. 1999లో అప్పటి న్యాయశాఖ మంత్రి వి.చంద్రశేఖర్ ప్రారంభించారు. పిల్లలమర్రిని చూడటానికి వచ్చే యాత్రీకులు పిల్లలమర్రితో పాటు మహబుబ్‌నగర్‌లో ఉన్న సూర్య లక్ష్మీ కాటన్‌మిల్లు ఆవరణలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పద్మావతి కాలనీలోని కొండపైన శ్రీకృష్ణ మందిరం, మరో గుట్టపైన అయ్యప్ప దేవాలయం, అలాగే నరసింహ్మాస్వామి దేవాలయం, మహబుబ్‌నగర్, భూత్పూర్ రోడ్డులో పాలకొండ వద్ద నిర్మించిన షిరిడిసాయి మందిరాన్ని దర్శించుకోవచ్చు.

# కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పేదల పాలిట వరం

(మహబూబ్‌నగర్, జనసమయం ప్రతినిధి:)

పేదల పాలిట వరంగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 165 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆడపిల్ల పెళ్లి చేయడం అనేది పేద కుటుంబాలకు పెద్ద భారమని చెప్పారు. పెళ్లి అనంతరం ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడమే కాకుండా ముఖ్యమంత్రి ని ఒప్పించి వేలకోట్ల రూపాయలను తెచ్చి మన మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ప్రధానంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల పేరుతోనే అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, ప్రతి పేద ఇంటి అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రతి ఇంట్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు తాహెర్, గులాం జహీర్, ఫక్రు, మజ్జీద్, నాయకులు అజ్మత్ అలి, ఖాజా పాషా, మోసిన్ , మోయీజ్, అలీం మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామన్నారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నగరం లోని పాలమూరు గో ఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంలో అధికంగా రసాయనాల వినియోగం వల్ల నేల నాణ్యత తగ్గిపోవడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రసాయనాలు, చీడపీడల మందులు వాడకుండా ఆర్గానిక్ పద్ధతిలో పంటలను పండించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు మార్కెట్లో కూడా మంచి డిమాండ్ కలిగి ఉంటాయని, రైతులు ఈ విధానాన్ని అవలంబించడం ద్వారా వారి ఆదాయం కూడా పెరగడమే కాకుండా సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించవచ్చు అని తెలిపారు.




ఆర్గానిక్ వ్యవసాయ సాగు దిశగా రైతులందరికీ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆర్గానిక్ పంటల మార్కెటింగ్‌కు తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతులు సమూహాలుగా ఏర్పడి కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఆర్గానిక్ వ్యవసాయంపై చైతన్యం పెంచుతూ, పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు అందించే విధానాన్ని అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్గానిక్ ఆహారం వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రైతులు, అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి ఆర్గానిక్ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్గానిక్ వ్యవసాయం చేసేవారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, పాలమూరు గో ఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు ముకుంద రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్, రాజ్ గోపాల్ గౌడ్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి , వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా బుకింగ్

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



(మహబూబ్‌నగర్, జనసమయం విలేకరి) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాంప్లెక్స్‌లోని జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ 2026కు సంబంధించి "యూరియా యాప్"ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా రైతులు యూరియాను సులభంగా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రైతులు తమ పనులు మానుకుని యూరియా కోసం క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా ఈ యాప్ ద్వారా జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న 250 అధీకృత ఎరువుల డీలర్ దుకాణాల్లో ఎక్కడైనా యూరియాను బుక్ చేసుకుని పొందవచ్చని పేర్కొన్నారు. వానాకాలం సీజన్--2026కు అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరత ఏ మాత్రం లేదని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 14,759 బ్యాగులు (664 మెట్రిక్ టన్నులు) యూరియా యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మార్క్ ఫెడ్‌లో 5,868 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 2,339 మెట్రిక్ టన్నులు, హోల్‌సేల్ డీలర్ల వద్ద 306 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 8,513 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జిల్లాలో కౌలు రైతులు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియాను పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పారదర్శకంగా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, ఏ.డి.ఏ (టెక్నికల్) బి. మాధవి, వ్యవసాయ అధికారి (టెక్నికల్) ఎం.ఎ. బాసిత్, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

## బీసీ సమాజ్, వివిధ కుల సంఘ నాయకుల డిమాండ్




( మహబూబ్‌నగర్, విలేకరి)

ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన నిందితున్ని కఠినంగా శిక్షించి, సమాజంలో మరెవరు ఇటువంటి చర్యలు చేయకుండా భయపడే విధంగా ప్రభుత్వం తన పని చేయాలని బీసీ సమాజ్ మరియు రజక సంఘాల నాయకులతో పాటు వివిధ కుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ రజక బిడ్డ పై జరిగిన ఘటనను అత్యంత హేమమైన చర్యగా భావిస్తున్నామని, ఖాజా పాషా అనే నిందితుని కఠినంగా శిక్షించి సమాజం ముందు ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకొకరు ఇటువంటి సంఘటన చేయాలంటేనే భయపడి విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బీసీ బిడ్డ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నిందితుని కఠినంగా శిక్షించాలని హాస్పిటల్లో చావు బతుకుల్లో పోరాడుతున్న ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కులవృత్తిని చేసుకొని జీవిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల సహకారాలు అందించి అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాని ఇతర రాజకీయ పార్టీలు ఏవి కూడా తమకు పట్టనట్లు ఉన్నారని నిందితుని రక్షించే విధంగా ముందుకు పోతున్నారని నిందితునికి కఠిన శిక్ష విధించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ రూపంలో తీసుకెళ్లి భాదిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామన్నారు. వివిధ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ఆపార్టీలు ఒకటే అని అగ్రవర్ణాల వారికి జరిగితే ఒక న్యాయం బీసీలకు జరిగితే మరొక న్యాయంగా ఈరోజు ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని నిందితుడిని కఠినంగా శిక్షించాలని వాళ్ళు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రైట్స్ అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంద్ర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, రజక సంఘం పట్టణ అధ్యక్షులు దుర్గేశ్ రజక, బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి అశ్విని రమేష్ ,బీసీ సమాజ్ పట్టణ అధ్యక్షుడు నరసింహ, రజక సంఘం నాయకులు పాండు, కిషోర్ వెంకటయ్యా, నగేష్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులకు అండగా నిలవడం సమాజ బాధ్యత

## పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి రూ.1 లక్ష చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



(మహబూబ్‌నగర్, విలేకరి)

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే జర్నలిస్టుల సంక్షేమానికి దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నిధికి ఆయన రూ.1 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఇప్పటికే పలువురు జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు. ప్రజలకు సమాచారం అందించే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే జర్నలిస్టులకు, పేద జర్నలిస్టులకు అవసరమైన సమయంలో అండగా నిలవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ శాసనసభ్యుల జీతంలో 50 శాతం కోత విధించినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి ప్రతి నెలా రూ.1 లక్షల చెక్కును అందజేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి నెలా జర్నలిస్టుల సంక్షేమ నిధికి సహకారం అందించడం అభినందనీయమని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ వేసిన మొదటి అడుగు ద్వారానే నేడు అనేక మంది జర్నలిస్టు సోదరులు ఆర్థిక సహాయం పొందుతున్నారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచే జర్నలిస్టుల పరిస్థితులను దగ్గరగా గమనించిన ఆయన జర్నలిస్టుల సంక్షేమం కోసం మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పల్లెమోని యాదయ్య, కోశాధికారి, రఘు, ముఖ్య సలహాదారు పరిపూర్ణం, సతీష్ కుమార్, కేశవులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# యువత గుండె నిండా బొద్దింకలే



2026 మే 15న భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ చేసిన వ్యాఖ్యలకు వ్యంగ్య ప్రతిస్పందనగా ఈ పార్టీ ఆవిర్భవించింది. ఆ వ్యాఖ్యలలో ఆయన నిరుద్యోగ యువతను "బొద్దింకలు", "సమాజ పరాన్నజీవులు" అని సంబోధించారు. కాక్‌రోచ్ జనతా పార్టీ మద్దతుదారులు బీహార్లో జరగనున్న బాంకీపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీ చేయాలని భావిస్తున్నట్లు నివేదికలు సూచించాయి.

**మూలం:** 2026 మే 15న ఒక సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ ఇలా వ్యాఖ్యానించారు: "ఉపాధి దొరకని లేదా వృత్తిలో స్థానం లేని బొద్దింకల్లాంటి యువకులు కొందరు ఉన్నారు. వారిలో కొందరు మీడియాగా, మరికొందరు సోషల్ మీడియాగా, ఆర్టీఐ కార్యకర్తలుగా, ఇతర కార్యకర్తలుగా మారి అందరిపై దాడులు చేయడం ప్రారంభిస్తారు. మరుసటి రోజు, అభిజీత్ దీప్కే (పూర్వపు ట్విట్టర్) లో "అక్కడ ఉన్న 'బొద్దింకల' అందరి కోసం ఒక వేదిక"ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అందులో నిరుద్యోగులు, బద్ధకస్తులు, నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవాళ్లు, వృత్తిపరంగా విమర్శించగల సామర్థ్యం ఉన్నవాళ్లు చేరడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ పార్టీ వెబ్‌సైట్ 2026 మే 16న "బద్ధకస్తులు, నిరుద్యోగుల గొంతుక" అనే ట్యాగ్‌లైన్‌తో ప్రత్యక్షమైంది. కేవలం 48 గంటల్లోనే ఈ ఉద్యమంలో 40,000 మందికి పైగా నమోదిత సభ్యులు చేరినట్లు పేర్కొన్నారు, ఆ తర్వాత ఈ సంఖ్య 70,000 దాటినట్లు నివేదికలు వచ్చాయి. ఈ ఉద్యమం బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాలకు విస్తరించింది.

**రాబోయే ఎన్నికలు:** 2026 మేలో, ఈ వ్యంగ్య ఆన్‌లైన్ ఉద్యమ మద్దతుదారులు బీహార్‌లోని బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో తమ మొదటి అభ్యర్థిని బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు నివేదికలు వచ్చాయి. ఈ ప్రతిపాదిత అభ్యర్థిత్వం భారతీయ జనతా పార్టీ, జన సూరాజ్ పార్టీ వంటి ప్రధాన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పోటీ చేయడానికి ఉద్దీపనగా నిలిచింది. రాజకీయ పరిశీలకులు ఈ చర్యను ఆన్‌లైన్ క్రియాశీలత, వ్యంగ్యం నుండి ఎన్నికల రాజకీయాల్లోకి విస్తరించడానికి ఉద్యమం చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించారు. సిజెపి తనను తాను "యువతకు, యువత ద్వారా, యువత కోసం–లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, సోమరితనం" అని వర్ణిస్తుంది. వ్యంగ్య స్వభావం ఉన్నప్పటికీ, పార్టీ అధికారిక ఐదు



పాయింట్ల మ్యానిఫెస్టోను విడుదల చేసింది సీజేపీ తనను తాను "యువత యొక్క, యువత చేత, యువత కొరకు రాజకీయ ఫ్రంట్ లౌకిక, సోషలిస్ట్, ప్రజాస్వామ్య, బద్ధకమైనది"గా అభివర్ణించుకుంటుంది. ఇది వ్యంగ్య స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఒక అధికారిక ఐదు పాయింట్ల మ్యానిఫెస్టోను విడుదల చేసింది

పదవీ విరమణ తర్వాత ఏ ప్రధాన న్యాయమూర్తికీ రివార్డుగా రాజ్యసభ సీటు ఇవ్వకూడదు. ఏదైనా చట్టబద్ధమైన ఓటు తొలగించబడితే, చీఫ్ ఎన్నికలు కమిషనర్ను ఉపా (UAPA) కింద అరెస్టు చేయాలి, ఎందుకంటే ఓటు హక్కును లాక్కోవడం "ఉగ్రవాదం కంటే తక్కువ కాదు". పార్లమెంటు స్థానాల సంఖ్యను పెంచకుండానే మహిళలకు 50% రిజర్వేషన్లు (33%కి బదులుగా) కల్పించాలి; అన్ని క్యాబినెట్ పదవులలో 50% మహిళలకే కేటాయించాలి. స్వతంత్ర మీడియాకు మార్గం సుగమం చేయడానికి అదానీ గ్రూప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ (అంబానీ) యాజమాన్యంలోని అన్ని మీడియా సంస్థల లైసెన్సులను రద్దు చేయాలి. "గోదీ మీడియా యాంకర్ల" బ్యాంక్ ఖాతాలను దర్యాప్తు చేయాలి. ఒక పార్టీ నుండి మరో పార్టీకి ఫిరాయించే ఏ ఎమ్మెల్యే లేదా ఎంపీ అయినా 20 సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా, ప్రభుత్వ పదవులను చేపట్టకుండా నిషేధించాలి. సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్ సూచించిన మరికొన్ని అంశాలను కూడా పార్టీ అంగీకరించింది:

ఈ పార్టీ ఆర్టీఐ (RTI) చట్టం పరిధిలోకి వస్తుంది.

ఇది అనామక విరాళాలు లేదా ఎలక్టోరల్ బాండ్లను అంగీకరించదు. ఇది ఎటువంటి "రహస్య కాక్‌రోచ్ కేర్స్ ఫండ్" (PM CARES ఫండ్ తరహాలో) స్థాపించదు.

సభ్యత్వం :సీజేపీలో చేరడానికి అర్హత ప్రమాణాలు ఉద్దేశపూర్వకంగా వ్యంగ్యంగా రూపొందించబడ్డాయి:

నిరుద్యోగి (''బలవంతంగా, ఇష్టపూర్వకంగా లేదా సూత్రప్రాయంగా" బద్ధకస్తుడు ("కేవలం శారీరక శ్రమకు మాత్రమే వర్తిస్తుంది") నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవాడు ("రోజుకు కనీసం 11 గంటలు, బాత్రూమ్ విరామాలతో కలిపి") వృత్తిపరంగా విమర్శించగల సామర్థ్యం (''కంటెంట్ పదునైనదిగా, నిజాయితీగా, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి") ఈ సభ్యత్వ ప్రక్రియలో మతం, కులం, లింగ భేదాలను పరిగణనలోకి తీసుకోబోమని పార్టీ పేర్కొంది.

# తిరుమల అన్న ప్రసాదంలో కొత్తగా మరో పదార్థం, భక్తులు కోరుకున్నట్లుగా..!!




తిరుమలలో అన్నప్రసాదానికి ఎంతో ప్రత్యేకత ఉంది. నిత్యం వేలాది మంది భక్తులు ఇక్కడ అన్న ప్రసాదం స్వీకరిస్తారు. తిరుమలకు వచ్చే భక్తులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన అన్నప్రసాదా లు అందించడమే లక్ష్యమని టీటీడీ చెబుతోంది. ఇదే సమయంలో భక్తుల నుంచి అన్న ప్రసాదం పై ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారు. ఇదే సమయంలో భక్తుల నుంచి వస్తున్న సూచనల మేరకు మెనూ లో మార్పులు చేస్తున్న టీటీడీ.. మరో కొత్త పదార్థం అందించాలని నిర్ణయించింది.

తిరుమలలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులకు అన్నదానం చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి మే మాసం వరకు 4.4 కోట్ల మంది భక్తులకు అన్నదానం చేసినట్లు టీటీడీ తెలిపింది. 15.8 టన్నుల బియ్యంతో నిత్యం 3 లక్షల మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వివరించింది. ఈ ఏడాది జనవరి మాసంలో కోటి, ఫిబ్రవరిలో 71.39 లక్షలు, మార్చిలో 84.85 లక్షలు, ఏప్రిల్‌లో 85 లక్షలు, మే నెలల్లో 92 లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు గణాంకాలతో సహా టీటీడీ పేర్కొంది. భక్తులక ోసం కొత్త నిర్ణయాలు గత మూడు నెలలుగా నిత్యం 60 వేల మంది భక్తులకు అల్పాహారం,1.56 లక్షల మందికి భోజనం,70 వేల మంది భక్తులకు పాలు, టీ, కాఫీ పంపిణీ చేసినట్లు టీటీడీ చెప్పింది. మరో వైపు అన్నప్రసాదం ట్రస్టుకు అందిన విరాళాలు రూ. 2,500 కోట్లకు చేరుకున్నాయని తెలిపింది. విరాళాలపై వచ్చే వడ్డీతో పాటు పలువురు భక్తులు ఉచితంగా ఇస్తున్న కూరగాయలతో నిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది. కాగా, కొద్ది నెలల క్రితం టీటీడీ అన్న ప్రసాదంలో వడ చేర్చింది. ఇక.. ఇప్పుడు భక్తుల నుంచి వస్తున్న సూచనల మేరకు పప్పును వడ్డించే అంశం పరిశీలిస్తోంది. ప్రస్తుతం అన్నం తో పాటు వెజిటబుల్ కర్రీ, సాంబారు, రసం, మజ్జిగ, చట్నీ, చక్కెర పొంగలితో పాటు వడను కూడా వడ్డించనున్నారు. ఇలా ఏడు రకాల రుచులను అన్నప్రసాదంగా అందిస్తున్న టీటీడీ ఇకపై పప్పును జోడించాలని భావిస్తోంది. ఈ మేరకు టీటీడీ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట.. ఆ నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు



తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా మారబోతుంది. యాదగిరిగుట్టను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం" కింద దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో కూడిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది.

యాదాద్రికి లక్షలాది మంది భక్తుల రాక కేంద్రం నుంచి వచ్చే ఈ ప్రత్యేక నిధులతో యాదాద్రి క్షేత్రానికి సరికొత్త మహర్దశ పట్టనుంది. యాదాద్రి ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తయిన తర్వాత క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా వీకెండ్స్, పండుగ రోజుల్లో లక్షలాది మంది తరలివస్తున్నారు. అయితే, ఈ స్థాయి రద్దీకి తగినట్లుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతి గృహాలు, రవాణా సౌకర్యాలు, కాటేజీలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాలను ఇస్తున్న కేంద్రం గతంలో నిధుల కొరత కారణంగా కేవలం ఆలయ నిర్మాణం, ల్యాండ్‌స్కేప్ గార్డెన్లు, ప్రధాన రహదారులకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టను సందర్శించి, భక్తులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాల రూపంలో ఈ మూలధన పెట్టుబడి సహాయాన్ని అందిస్తోంది. యాదగిరిగుట్టలో అభివృద్ధి చేసే పనుల ప్రతిపాదనలు ఇవే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యాదగిరిగుట్టతో పాటు బౌద్ధ సంస్కృతికి నిలయమైన నాగార్జునసాగర్ 'బుద్ధవనం', అడ్వెంచర్ టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న వికారాబాద్ 'అనంతగిరి కొండలను' కూడా ఈ పథకం కింద అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత రూ.500 కోట్ల నిధులతో యాదగిరిగుట్టలో కొండ చుట్టూ ఆధునిక రింగ్ రోడ్ల నిర్మాణం మరియు విశాలమైన మల్టీ-లెవెల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

ప్రపంచ ఆధ్యాత్మిక పటంలో ప్రత్యేక గుర్తింపు కోసం ప్రభుత్వ నిర్ణయం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొండపైకి వెళ్లే భక్తుల కోసం ఎలక్ట్రిక్ వాహనాల సేవలను విస్తరించాల్సి ఉంది. అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా డిజిటల్ గైడెన్స్ వ్యవస్థలు, అత్యాధునిక పర్యాటక సమాచార కేంద్రాల స్థాపన చేయాల్సి ఉంది. దేశ, విదేశీ భక్తుల సౌకర్యార్థం ఫైవ్ స్టార్ రేటింగ్ వసతులతో కూడిన కాటేజీలు, భారీ కన్వెన్షన్ సెంటర్లు మరియు మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్ల నిర్మాణం చేయాల్సి ఉంది. యాదగిరిగుట్ట, ఈ నూతన అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రపంచ ఆధ్యాత్మిక పటంలో ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకోనుంది.

# కొత్తగా రోడ్డెక్కనున్న ఇందిరా మహిళా శక్తి బస్సులు


తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారత, వారి ఆర్థిక బలోపేతమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక అడుగు వేసింది. 'ఇందిరా మహిళా శక్తి'




పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను కేవలం ప్రయాణికులుగా కాకుండా, బస్సుల యజమానులుగా మార్చే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 400 కొత్త ఇందిరా మహిళా శక్తి బస్సులు ఇందులో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ 'మహిళాశక్తి సభ'లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులను అధికారికంగా అందజేసి, జెండా ఊపి ప్రారంభించనున్నారు. వీటిలో తాజాగా జోడించిన 400 కొత్త ఇందిరా మహిళా శక్తి బస్సులు కూడా ఉన్నాయి. ఈ పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు కేవలం రవాణా వ్యవస్థలో భాగస్వాములుగా మారడమే కాకుండా, అద్భుతమైన స్థిర ఆదాయాన్ని పొందనున్నాయి. బస్సులకు రూ.69,468 అద్దె రూపంలో నేరుగా మహిళాసంఘాల ఖాతాల్లో జమ మహిళా సంఘాల ద్వారా బ్యాంకురుణాల సహాయంతో రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఈ బస్సులను కొనుగోలు చేయించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. తెలంగాణ రవాణా సంస్థ 553 బస్సులను అద్దె ప్రాతిపదికన నడుపుతుంది. బస్సులకు అవసరమైన డ్రైవర్లు, కండక్టర్లను ఆర్టీసీ యాజమాన్యమే సమకూరుస్తుంది. డ్రైవర్, కండక్టర్ జీతభత్యాలు, ఇతర నిర్వహణఖర్చులు పోను ఒక్కో బస్సుకు ప్రతి నెల రూ.69,468 అద్దె రూపంలో నేరుగా మహిళాసంఘాల ఖాతాల్లో జమ అవుతుంది. ఏడాదికి మొత్తంగా రూ. 244.08 కోట్ల స్థిరమైన అద్దె ఆదాయం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు రూ. 199.08 కోట్ల భారీ పెట్టుబడిని పెట్టాయి. దీనికి ప్రతిఫలంగా వారికి ప్రతి నెల రూ. 20.34 కోట్ల చొప్పున.. ఏడాదికి మొత్తంగా రూ. 244.08 కోట్ల స్థిరమైన అద్దె ఆదాయం సమకూరనుంది. ప్రారంభంలో తీసుకున్న బ్యాంకు రుణాలు పూర్తిగా చెల్లింపు పూర్తయిన తర్వాత, ఆ బస్సులు పూర్తిగా సదరు మహిళా సమాఖ్యల సొంత ఆస్తిగా మారిపోతాయి. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేలా ప్రభుత్వం ప్లాన్ దేశంలోనే మహిళా సంఘాలకు ఈ స్థాయిలో ఆర్టీసీ బస్సులను కేటాయించి, వారిని వ్యాపారవేత్తలుగా మార్చేలా ఇలాంటి వినూత్న పథకాన్ని అమలు చేయడం తెలంగాణలోనే ప్రథమం కావడం విశేషం. బస్సుల పంపిణీతో పాటు మహిళలు వివిధ రకాల స్వయం ఉపాధి రంగాలలో, కుటీర పరిశ్రమలలో రాణించేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా రూ. 500 కోట్ల విలువైన 'వడ్డీ లేని రుణాల' చెక్కులను కూడా మహిళా ప్రతినిధులకు అందజేస్తారు. మహిళల చేతుల్లో ఆర్టీసీ బస్సులు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, స్కూల్ యూనిఫాం తయారీ కేంద్రాల అనంతరం ఇప్పుడు ఆర్టీసీ బస్సుల నిర్వహణను కూడా మహిళల చేతుల్లో పెడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పున్నారు.

# హైడ్రా భారీ ఆపరేషన్.. రూ. 30 వేల కోట్ల విలువైన 200 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

హైదరాబాద్ శివారు పుప్పాలగూడ–ఖాజాగూడ సరిహద్దుల్లో రూ. 30 వేల కోట్ల విలువైన 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసింది. హైకోర్టు 2019 తీర్పు ఆధారంగా.. సొసైటీ టూ సేవ్ రాక్స్ ఫిర్యాదు మేరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. దీని ద్వారా 250 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన రాతి గుట్టలు, గుహలు కబ్జాల నుండి రక్షించారు. సమీపంలోని భగీరథమ్మ చెరువు పునరుద్ధరణతో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చనున్నారు.



హైదరాబాద్ నగర పర్యావరణ చరిత్రలో నిలిచిపోయేలా హైడ్రా మరో భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రకృతి సంపదను కాపాడే క్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ – ఖాజాగూడ సరిహద్దుల్లోని దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కబ్జాదారుల బారి నుంచి రక్షించిన ఈ భూమి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 30 వేల కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమిని కాపాడటమే కాకుండా.. ఈ ప్రాంతంలో ఉన్న అత్యంత అరుదైన దాదాపు 250 కోట్ల సంవత్సరాల నాటి చారిత్రక రాతి గుట్టలు, అతి పురాతన రాతి గుహలు, సహజసిద్ధమైన వృక్ష సంపదను కూడా హైడ్రా ఈ ఆపరేషన్ ద్వారా సంరక్షించింది. ఈ చారిత్రక రాతి గుట్టలను కాపాడాలని కోరుతూ సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు దశాబ్దాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసేలా ఈ ప్రాంతంలో జరుగుతున్న క్వారీయింగ్, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు 2019లోనే ఈ చారిత్రక గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని కాపాడాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే క్షేత్రస్థాయిలో హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ భూమి కబ్జాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.



ఈ నేపథ్యంలో రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జరిపిన సంయుక్త సర్వేలో ఇది ప్రభుత్వ భూమిగా నిర్ధారణ అయింది. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాలు, సర్వే నంబరు 454/1 లో 119.05 ఎకరాలు.. మొత్తంగా 293.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించింది. అయితే, పుప్పాలగూడ, ఖాజాగూడ గ్రామాల మధ్య సరిహద్దుల ఓవర్‌ల్యాప్ సమస్యల వల్ల 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులదిగా తేలింది. దీంతో హెచ్ఎండీఏ పరిధిలో మిగిలిన 200 ఎకరాలను క్లియర్ చేసి యుద్ధప్రాతిపదికన ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కాగా.. ఇదే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఆపరేషన్ పట్ల పర్యావరణ ప్రేమికులు, భక్తులు, స్థానిక ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సహజసిద్ధమైన వ్యూ పాయింట్లతో, ఎంతో ఎత్తుగా ఉండే ఈ కొండ ప్రాంతాన్ని కాపాడటం ద్వారా ప్రకృతి పట్ల ప్రభుత్వం ఉన్నతమైన బాధ్యతను చాటుకుందని రాక్ సొసైటీ ప్రతినిధులు కొనియాడారు. చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడినందుకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల నాటి సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ చొరవను అందరూ అభినందిస్తున్నారు. అంతేకాకుండా, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా ప్రస్తుతం పునరుద్ధరిస్తోంది. ఒకపక్క ఎత్తైన చారిత్రక కొండలు, దిగువన అందమైన భగీరథమ్మ చెరువు సిద్ధమైతే భవిష్యత్తులో ఈ ప్రాంతం హైదరాబాద్‌లోనే అత్యంత ప్రముఖ పర్యాటక, పర్యావరణ కేంద్రంగా విరాజిల్లుతుందని నిపుణులు భావిస్తున్నారు.



# అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.. క్యాబినెట్ భేటీలో మంత్రులకు విజయ్ వార్నింగ్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, గత నెల 10న ముఖ్యమంత్రిగా దళపతి జోసెఫ్ విజయ్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు నెల రోజుల తర్వాత మొదటి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏకంగా 436 అంశాలపై ఓ కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించినట్టు సమ్ముచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చే దిశగా కృషిచేయాలని మంత్రులకు సూచించిన విజయ్.. అవినీతికి పాల్పడితే సహించేది లేదని వారికి హెచ్చరికలు చేసినట్టు తెలుస్తోంది. అవినీతికి దూరంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవంటూ తన క్యాబినెట్ సహచరులకు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం సచివాలయంలో విజయ్ నేతృత్వంలో జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశంలో అవినీతిరహిత పాలనపై దృష్టి సారించి, 436 దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన ఒక ప్రతిష్టాత్మక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. 'వెట్రి తమిళగం' పేరిట నిర్వహించిన ఈ క్యాబినెట్ దాదాపు గంటకుపైగా కొనసాగింది. ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాసంక్షేమానికి సంబంధించిన పథకాలను త్వరతిగతిన అమలు చేయాలని మంత్రులకు విజయ్ సూచించారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చి, పథకాలను అర్హులకు పథకాలను చేర్చాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవినీతికి పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తమ కింద పనిచేసేవారూ ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత మీదేనంటూ మంత్రులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. అవినీతిరహిత సుపరిపాలన అందజేయడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం, బడ్జెట్, పెట్టుబడులు, మద్యం దుకాణాలు మూసివేత, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు, ఉద్యోగావకాశాలు, మహిళలకు ఆర్థిక సాయం సహా 436 అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. క్యాబినెట్ సమావేశం తర్వాత మంత్రి నిర్మల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... సమగ్ర కార్యచరణ పథకాలపై చర్చించినట్లు తెలిపారు. తమ శాఖల్లో అమలవుతోన్న పథకాలు, తమ అభిప్రాయాలు, సమీక్షల గురించి ముఖ్యమంత్రికి మంత్రులు వివరించారని, అనంతరం వాటిని ఎలా అమలు చేయాలనే దానిపై సీఎం సూచనలు, మార్గదర్శకాలను అందించారని చెప్పారు. అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి సమర్పించారని మంత్రి తెలిపారు. ప్రతి శాఖ ఏ దిశలో పురోగమించాలో, ఏ లక్ష్యాలను సాధించాలో వివరిస్తూ నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమాలను మొత్తం 10 'పిల్లర్లుగా'గా వర్గీకరించి, వాటిని అనేక 'సబ్-పిల్లర్లు'గా 'దార్శనిక ప్రకటనలు' గా విభజించారు" అని మంత్రి నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. తమిళుల అస్థిత్వం, గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత, మహిళలు, యువజన సంక్షేమం, రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారుల సంక్షేమం, ప్రపంచ స్థాయి విద్య, తమిళనాడు సుసంపన్నత, ఆరోగ్యం, నిజాయితీ, పారదర్శక పాలన సహా పలు అంశాలపై సమగ్రంగా చర్చించారని తెలిపారు. ప్రభుత్వం నుంచి ప్రజలు ఎక్కువగా ఆశించేది సుపరిపాలన కాబట్టి.. ప్రతి అడుగులోనూ అది కనిపించాలని ముఖ్యమంత్రి కోరారని, సానుకూల దృక్పథంతో తమ విధులను నిర్వర్తించాలని తన మంత్రివర్గ సహచరులకు సూచించారని వర్గాలు తెలిపాయి.

# కేంద్రం మరో బిగ్ షాక్.. వారికి ఇక సబ్సిడీతో 4 గ్యాస్ సిలిండర్లే.. సగానికి సగం తగ్గింపు

అమెరికా– ఇరాన్ యుద్ధం నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరుగుతుండగా.. భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థలో ఇబ్బందులు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలు సహా గ్యాస్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఉజ్వల యోజన కింద సబ్సిడీతో అందించే సిలిండర్ల సంఖ్యలో కోత విధించింది. ఇక్కడ సగానికి సగం తగ్గించడం గమనార్హం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ.. ప్రధాన నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి షాకింగ్ ప్రకటన చేసింది. నిరుపేదలకు, దిగువ మధ్యతరగతి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ స్కీంకు సంబంధించి కఠిన నిర్ణయం తీసుకుంది. ఉజ్వల పథకం కింద ఇస్తున్నటువంటి సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కుదించింది. అంతకుముందు వరకు ఏడాదికి 9 గ్యాస్ సిలిండర్ల వరకు రాయితీ ఇచ్చేది కేంద్రం. దీనిని ఇప్పుడు 4 సిలిండర్లకే పరిమితం చేసింది. స్కీమ్ ప్రారంభంలో ఇంకా ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ ఇచ్చేవారు. తర్వాత దానిని 9కి తగ్గించగా.. ఇప్పుడు దాంట్లో సగానికి కుదించి నాలుగుకు పరిమితం చేసింది.



ప్రస్తుత పశ్చిమాసియా పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని.. కుటుంబ సగటు వినియోగానికి అనుగుణంగానే మార్పులు చేసినట్లు పెట్రోలియం శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ మల్ వెల్లడించారు. అంతకుముందు ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ రూ. 200 గా ఉండగా.. 12 సిలిండర్ల వరకు రాయితీ ఇచ్చేదని చెప్పిన ప్రవీణ్.. తర్వాత కేంద్రం గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రూ. 300 కు పెంచిందని గుర్తుచేశారు. ఇతర చాలా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర తక్కువగా ఉందని చెప్పిన ఆయన.. ఒక్కో సిలిండర్‌పై ఆయిల్ కంపెనీలు రూ. 700 చొప్పున భారాన్ని భరిస్తున్నాయన్నారు.

**పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్– డీజిల్ ధరలు..**

మిడిల్ ఈస్ట్‌లో అమెరికా– ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జలసంధిలో చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థ స్తంభించిపోయింది. ఈ క్రమంలోనే కొరత సంక్షోభం నెలకొంది. దీంతో క్రూడాయిల్ ధరలు పెరుగుతుండగా.. దేశీయంగా చమురు కంపెనీలు ఆ భారాన్ని భరించలేక ఇటీవల వరుసగా పెట్రోల్, డీజిల్ ధరల్ని పెంచడం సహా గ్యాస్ సిలిండర్ ధరల్ని కూడా పెంచుతున్నాయి. తొలుత కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరల్నే భారీగా పెంచగా.. ఇటీవల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర కూడా పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 994 కు చేరింది. యుద్ధానికి ముందు ఇది రూ. 905 గా ఉండేది.

# తెలంగాణలో ఈవీలకు డిమాండ్.. ప్రతి 12 కొత్త వాహనాల్లో ఒకటి ఎలక్ట్రిక్‌కే, ఏడాదిలో రోడ్లపైకి 10.62 లక్షల వాహనాలు

తెలంగాణలో 2025-26 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది రిజిస్టర్ అయిన మొత్తం 10.62లక్షల కొత్త వాహనాల్లో 91,637 ఎలక్ట్రిక్ వాహనాలే (8.6 శాతం). అంటే ప్రతి 12 వాహనాల్లో ఒకటి ఈవీ కావడం విశేషం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సగానికి పైగా వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈవీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.769.81 కోట్ల జీవితకాల పన్ను మినహాయింపులను అందించడం ఈ వృద్ధికి కీలక దోహదకారిగా నిలిచిందని నిపుణులు చెబుతున్నారు.తెలంగాణలో పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థ దిశగా అడుగులు శరవేగంగా పడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2025-26) లో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు సరికొత్త రికార్డులను సృష్టించాయి. ఈ కాలంలో మొత్తం 91,637 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణా శాఖ వద్ద నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలో నమోదైన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాలలో ఇవి ఏకంగా 8.6 శాతం వాటాను దక్కించుకోవడం విశేషం. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. తెలంగాణలో రిజిస్టర్ అయిన ప్రతి 12 కొత్త వాహనాలలో ఒకటి ఖచ్చితంగా ఎలక్ట్రిక్ వాహనమేనని స్పష్టమవుతోంది.

రాష్ట్రంలో వాహనాల కొనుగోలు సామర్థ్యం, సొంత వాహనాల వాడకం విపరీతంగా పెరుగుతున్న తరుణంలోనే ఈ ఈవీ విప్లవం కూడా ఊపందుకుంది. 2025-26 లో తెలంగాణ రోడ్లపైకి రికార్డు స్థాయిలో 10.62 లక్షల నూతన వాహనాలు వచ్చాయి. అంటే సగటున ప్రతిరోజూ దాదాపు 2900 కొత్త వాహనాలు రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో భాగమవుతున్నాయి. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ప్రజల తలసరి ఆదాయం, వ్యయ సామర్థ్యం పెరగడం, విస్తరిస్తున్న పారిశ్రామిక కార్యకలాపాలు, ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిసరాల్లో వ్యక్తిగత ప్రయాణ



సాధనాలకు పెరిగిన డిమాండ్ ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. గ్రేటర్ హైదరాబాద్, దాని పరిసర ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాలే ఎప్పటిలాగే వాహన రిజిస్ట్రేషన్లలో సింహభాగాన్ని ఆక్రమించాయి. హైదరాబాద్ జిల్లాలో 1,97,539 కొత్త వాహనాలతో మొదటి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలో 1,87,044 రిజిస్ట్రేషన్లతో తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1,75,630 నూతన వాహనాలతో మూడో స్థానంలో నిలించింది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే రాష్ట్రంలోని మొత్తం కొత్త వాహన రిజిస్ట్రేషన్లలో సగానికి పైగా అంటే 50 శాతానికి పైనే నమోదు కావడం గమనార్హం.

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడానికి, కొనుగోలుదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలు, పన్ను మినహాయింపులను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈవీ కొనుగోలుదారులకు ఏకంగా రూ. 769.81 కోట్ల విలువైన లైఫ్‌టైమ్ టాక్స్ మినహాయింపులను ప్రభుత్వం పొడిగించింది. ఈ భారీ ప్రోత్సాహకాలు ఈవీల ప్రారంభ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి, పెట్రోల్-డీజిల్ వాహనాల నుండి బ్యాటరీ వాహనాల వైపు వేగంగా మారడానికి పౌరులను ప్రేరేపిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.

# తెలంగాణలో భూముల ధరలు పెంపు



భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ధరలను సవరిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణను శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక మేరకు ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు. ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ విలువల మధ్య వ్యత్యాసాలను పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామన్నారు.

గత ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా.. అశాస్త్రీయ పద్ధతుల్లో 2021-22 సంవత్సరాల్లో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను పెంచడంతో పాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన సవరణలు క్షేత్రస్థాయి అధ్యయనం లేకుండా కేవలం శాతం గణనల ఆధారంగా, పట్టికల ప్రకారం చేపట్టడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే చాలా తక్కువగా, మరికొన్ని ప్రాంతాల్లో అధికంగా విలువలు నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.

వాస్తవ మార్కెట్ ధరలకు.. ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఉండటం వల్ల భూ లావాదేవీలలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని.. ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల (SRO) పరిధిలో మార్కెట్ విలువల పునర్విమర్శ చేపట్టామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను పరిశీలించి సవరించిన విలువలను రూపొందించి ఆమోదించాయని పేర్కొన్నారు.

ఇక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ సవరణలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, భూ లావాదేవీలలో పారదర్శకత పెంపునకు, ప్రభుత్వ ఆదాయ వృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు.

# మారుతి నుంచి ఇండియాలోనే మొదటి ఫ్లెక్స్ ఫ్యూయల్ కార్ లాంచ్

వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా మారుతి సుజుకి ఇండియాలోనే మొదటి ఇథనాల్ ఫ్లెక్స్ ఫ్యూయల్ వ్యాగన్ ఆర్ కార్ ను అఫీషియల్ గా లాంచ్ చేసింది. ఇండియా ఆటోమొబైల్ మార్కెట్ లో మోస్ట్ పాపులర్ కార్ మేకర్ మారుతి సుజుకి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. జూన్ 5న రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోనే మొట్టమొదటి ఫ్లెక్స్ ఫ్యూయల్ కార్ 'వ్యాగన్ ఆర్' ను ఆవిష్కరించింది. ఈ సరికొత్త హ్యాచ్‌బ్యాక్ కార్ ఏకంగా ఈ85 ఇంధనం అంటే 85 శాతం ఇథనాల్ బ్లెండ్ గల పెట్రోల్ తో నడిచే కెపాసిటీని కలిగి ఉంటుంది. ఈ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ కు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాంప్రదాయ ఫాజిల్ ఫ్యూయల్స్ నుంచి క్లీన్ ఎనర్జీ వైపు ఇండియా వేగంగా అడుగులు వేయడానికి ఈ కార్ లాంచ్ ఒక కీలకమైన మైలురాయి కానుంది.

**కాలుష్యం తగ్గించడమే లక్ష్యం..**

సాధారణ పెట్రోల్ కార్లతో పోలిస్తే ఇథనాల్ బ్లెండ్ ఇంధనాల వల్ల సైలెన్సర్ నుంచి వచ్చే హానికరమైన ఉద్గారాలు భారీగా తగ్గుతాయి. దీనివల్ల క్రూడ్ ఆయిల్ దిగుమతులు కూడా తగ్గుతాయని ఇండో-జాపనీస్ ఆటోమొబైల్ జెయింట్ మారుతి సుజుకి స్పష్టం చేసింది. ఆటోమొబైల్ రంగానికి అవసరమైన ఇంధన భద్రతను అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే ఈ ఇనిషియేటివ్ తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ ఫ్లెక్స్ ఫ్యూయల్ వ్యాగన్ ఆర్ లో ఎక్కువ శాతంలో ఉండే ఇథనాల్ ను తట్టుకోవడానికి వీలుగా నూతన ఫ్యూయల్ డెలివరీ కాంపోనెంట్స్, ప్రత్యేక మెటీరియల్స్, రివైజ్డ్ ఇంజిన్ కాలిబ్రేషన్ సిస్టమ్ ను వాడారు.

## ఇథనాల్ తో నడిచే వ్యాగన్ ఆర్ వెర్షన్ రెడీ..




ఇందులో ఉండే అడ్వాన్స్డ్ పవర్‌ట్రెయిన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఇంధనంలో ఉన్న ఇథనాల్ శాతాన్ని బట్టి ఫ్యూయల్ ఇంజెక్షన్, కంబషన్ పారామీటర్లను రియల్ టైమ్ లో అడ్జస్ట్ చేస్తూ బెస్ట్ పర్ఫార్మెన్స్ ను ఇస్తుంది. అందరికీ అందుబాటులో ఉండే బడ్జెట్ కార్. ఇండియా మార్కెట్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్స్ లో ఒకటైన వ్యాగన్ ఆర్ కార్ ను మొదటి ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్ గా తీసుకురావడం ఒక మంచి డెసిషన్ అని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని రీజనబుల్ ప్రైస్ రేంజ్ వల్ల దేశంలోని మిడిల్ క్లాస్ కస్టమర్లకు కూడా ఇథనాల్ టెక్నాలజీ ఈజీగా అందుబాటులోకి వస్తుంది. ఈ లాంచ్ పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇండియా భారీగా క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటోందని, ఇథనాల్ లాంటి బయో ఫ్యూయల్స్ వల్ల ఈ డిపెండెన్సీ తగ్గుతుందని అన్నారు. ఈ ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికల్స్ వల్ల ఇథనాల్ కు మార్కెట్ లో మంచి డిమాండ్ ఏర్పడి గ్రామీణ ఎకానమీ బలోపేతం అవుతుందని, మన రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫస్ట్ కార్ ను తెచ్చినందుకు మారుతి సుజుకిని అభినందించారు.

# ఆర్టికల్ 19


# భారత రాజ్యాంగం

"అంతేకాకుండా న్యాయసానం, స్వరూపాన్ని పటించుకోకుండా ముందుగా అడంకులు సృష్టించడం, వాక్, భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యానికి ప్రమాద హెచ్చరికలని ఎందుకంటే, వాటిని అనుమతిస్తే. నిరంకుశమైన మరియు అహేతుక నిరయాలు రావడానికి కారణమౌతాయని అభిప్రాయపడింది.

సినిమా, శక్తివంతమైన ప్రచార సాధనము, ప్రేక్షకుల మనసులపై తీవ్రమైన అభిప్రాయాలను ముద్ర వేయడానికి ఎంతో శక్తివంతమైనది. అందుచేత అది అందజేసే సందేశము, సంఘమునకు లేదా సంఘములోని ఏదేని వర్గమునకు ప్రతికూల ప్రభావము కలిగించేదిగా ఉండకుండా చూడాలి. అందుచేత దుష్పరిణామాలనుండి సంఘమును కాపాడటానికి సినిమాలపై ముందస్తు ఆంక్షలు విధించడం ద్వారా సెన్సార్ చేయుడం నబబని అభిప్రాయపడటం జరిగింది. ఒక చలన చిత్రమును ముందస్తు సెన్సార్ లేకుండా అనుమతించినపుడు అది నమాజంపై దుష్పరిణామాలు చూపుతాయి. కాబట్టి, రాజ్యాంగంలోని 19(2) వ ఆర్థికలు పొందువరిచిన సామాజిక శ్రేయస్సును సంరక్షించడానికి, సెన్సార్ షిప్ యాక్టు తీసుకొని రావడం జరిగింది. అట్టి సెన్సార్ షిప్పు హేతుబద్ధమై ఉంది. రాజ్యాంగంలోని 19 వ ఆర్థికలు యొక్క వరీక్షకు నిలువ గలిగేదిగా ఉండాలి. ఉన్నది కూడా."

## (జాతీయ గీతం కేసు)

బిజయ్ ఎమాన్యూలు VS. స్టేట్ ఆఫ్ కేరళ, (1986)3 SCC 615. కేను "జాతీయ గీతం" కేసుగా ప్రఖ్యాతి చెందింది. సుప్రీంకోర్టు, జాతీయగీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని అభిప్రాయపడింది. ఒక వ్యక్తికి మతపరమైన విశ్వాసంపై ఆధారపడిన నిజాయితీతో కూడిన ఆక్షేపణలు ఉన్నప్పుడు, మాత్రమే అతనిని జాతీయ గీతం




పాడవలసిందిగా వత్తిడి చేయరాదని అభిప్రాయపడింది. అంతేకాకుండా, వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్యంలో మౌనంగా వుండే హక్కు చేరి వుందని కూడ అభిప్రాయవడింది. ఈ తీర్పు, జాతీయ సమైఖ్యతకు నమష్టి చిహ్నమైన జాతీయ గీతాన్ని మతం పేరుతో వివిధ మతాలకు చెందిన వ్యక్తులు అగౌరవపరిచే పరిణామాలకు దారి తీసేదిగా ఉందని అభిప్రాయవడటం జరిగింది. భావ ప్రకటన స్వాతంత్ర్యం తెలిపే ఆర్టికల్ 19(1)(a) తో మత విశ్వాసాలు పేరుతో జాతీయ గీతం పాడుటను నిరాకరించే వ్యక్తికి ఎట్టి ప్రమేయము ఉండరాదు. (Freedom of Speech and Expression has nothing to do with a person who refuses to sing National Anthem in the name of religious belief)

ఎల్.ఐ.సి. VS. మనూభాయ్ డి.షా (AIR1993 SC 171) ఈ కేసులో సుప్రీంకోర్టు ఏదేని వరిపాలన చర్యపై విమర్శను ప్రభుత్వం నిషేధించ జాలదని అభిప్రాయవడింది. (State cannot prohibit criticism of executive action).

భారతదేశంలో వత్రికా రంగం, ఎట్టి విశేషాధికారాన్ని కలిగివుండలేదు. అది ఎవరేని ఇతర సామాన్య పౌరుని మాదిరిగానే ఉంటున్నది.

రాజ్యం, పత్రికలను వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్యం హరించేది లేదా పరిమిత పరిచేది అయిన శాసనాలకు లోను చేయరాదు. దీని వలన పత్రికల సర్క్యులేషను పరిమితం చేసినట్లు అవుతుంది. ఇది సమాచార వ్యాప్తి పరిధిని తగ్గిస్తుంది. ఫలితంగా హక్కులను వినియోగించుకొనే పద్ధతులను ఎంపిక చేసుకోవడంలో పత్రికల స్వేచ్ఛను హరిస్తుంది. తద్వారా, పత్రికా స్వాతంత్ర్యం తగ్గిపోగలదు. (బెన్నెట్ కోల్మన్ VS. యూనియన్ ఆఫ్ ఇండియా AIR 1973 SC 106).

రాజ్యం, పత్రికలపై అత్యధిక నిషిద్ధమైన బరువు బాధ్యతలను మోవడం ద్వారా పత్రికలను ఏకాకి చేయరాదు. దీని వలన పత్రికల సర్క్యులేషను పరిమితమవుతుంది. ప్రత్యామ్నాయ మీడియాను ఎంపిక

ప్రాథమిక హక్కులు

చేసుకొనే సాధనాలను గుర్తించే హక్కుపై పెనాల్టీ విధించినట్లవుతుంది. బెన్నెట్ కోల్మన్ VS.(AIR 1973 SC 106). రాజ్యం, ఉద్దేశపూర్వకంగా సమాచార వ్యాప్తిని పరిమితం చేయునట్లు చేయు నిర్దిష్ట పన్నును (Special Tax) పత్రికలపై విధించరాదు. ఇండియన్ ఎక్స్ ప్రెస్‌వా. యూనియన్ ఆఫ్ ఇండియా (AIR 1958 SC 578).

మరణ శిక్ష పడిన జైలు ఖైదీలను ఇంటర్వ్యూ చేయుట : ఎం. హాసన్ VS. గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి. (AIR 1998 AP 35 F.B.) కేసులో, సుప్రీంకోర్టు, జైలులో మరణ శిక్ష విధించబడిన ఖేదీలను ఇంటర్వ్యూ చేయడానికి జర్నలిస్టుకు మరియు వీడియో కుకు జైలు అధికారులు, అనుమతిని నిరాకరించడం, రాకరించడం, పౌరులకున్న వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్యపు కాలిక హక్కును ఆర్థికలు 19(1)(a) క్రింద హరించడమేనని అభిప్రాయపడింది. మేనకా గాంధీ వా. యూనియన్ ఆఫ్ ఇండియా (AIR 1978 SC 597) ఈ కేసులో, సుప్రీంకోర్టు, వాక్, భావ ప్రకటన స్వాతంత్రపు హక్కుకు భౌగోళిక పొద్దులు లేవు. ఒక వ్యక్తి తన అభిప్రాయాలను దేశం లోపలగాని, దేశం బయటగాని వ్యక్తీకరించవచ్చునని అభిప్రాయపడింది.

**వార్తా పత్రికలపై అమ్మకపు పన్ను విధించరాదు :**

ప్రింటర్స్ (మైసూరు) లిమిటెడ్ VS. అసి స్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు, (1994)2 SCC 434 కేసులో, సుప్రీంకోర్టు. దేశంలోని వార్తా పత్రికలపై ఎలాంటి అమ్మకపు పన్నును విధించడానికి వీలు లేదని అభిప్రాయపడింది. అయితే, న్యాయస్థానం, ఇది, పత్రికలు, పన్ను విధింపు శాసనాలు లేదా పారిశ్రామిక సంబంధాలకు సంబంధించిన సాధారణ వ్యావక శాసనాలు లేదా ఉద్యోగుల సర్వీసు . పరిస్థితులు ప్రభుత్వ వినిమయాలకు అతీతమైనదిగా అర్థం చేసుకోరాదని స్పష్టీకరించింది.

**వార్తా పత్రిక ప్రచురణకు ముందుగానే సెన్సార్‌షిప్పు :**

బ్రిజ్ భూషణ్ VS. స్టేట్ ఆఫ్ ఢిల్లీ (AIR 1950 SC 129) కేసులో సుప్రీంకోర్టు, ఒక జర్నలుపై దాని ప్రచురణకు పూర్వం సెన్సార్ (ప్రీ సెన్సార్ షిప్పు)ను విధించడం. 19(1) (ఎ) వ ఆర్టికలును ఉల్లంఘనీయమని తీర్పు చెప్పింది.

**ఒక రాష్ట్రం నుండి వేరొక రాష్ట్రములో సర్క్యులేషను :**

రమేష్ థావర్ S. స్టేట్ ఆఫ్ మద్రాను (1950 SC 124) కేసులో న్యాయస్థానం ఒక రాష్ట్రంలో ఒక జర్నలు ప్రవేశించకుండాను, పత్రిక సర్క్యులేటు కాకుండాను నిషేధించే శాసనం చెల్లదని పేర్కొనింది.

**పేజీల సంఖ్య న్యాయ విరుద్ధము :**

బెన్నెట్ కోల్మన్ VS. యూనియన్ ఆఫ్ ఇండియా (AIR 1973 SC 106) అను కేసులో.

సుప్రీంకోర్టు, ఒక వార్తాపత్రిక ప్రచురించవలసిన పేజీలు సంఖ్యను నిర్ణయిస్తూ జారీ చేసిన న్యూస్ ప్రింట్ కంట్రోలు ఆర్డరు, రాజ్యాంగంలోని 19(1) (ఎ) మరియు 14వ ఆర్టికల్సులో హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేదిగా న్యాయస్థానంలో సవాలు చేయడం జరిగింది.

ఈ కేసులో న్యాయస్థానం న్యూస్ ప్రింట్ పాలసీ, పిటీషనరుయొక్క వాక్ మరియు భావ ప్రకటన స్వాతంత్ర్యపు హక్కును సంకుచితవరస్తున్నారని, మరియు న్యూస్ ప్రింట్ పాలసీ, 19(2) ఆర్థికలు వరిధిలో వల సమంజనమైన నిర్బంధనకాదని అభిప్రాయపడింది.

ఆర్టికల్ 1

కార్యదర్శి I&B మంత్రిత్వశాఖ ఎూ. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాలు (1995) 2 SCC 16 సుప్రీంకోర్టు, ఎలక్ట్రానిక్ మిడియాపై ప్రభుత్వానికి గుత్తాధిపత్యం లేదని ఒక పౌరుడు 19(ఎ) ఆర్థికలు క్రింద ఏదేని ముఖ్యమైన సంఘటనను, రేడియో / టివి. ద్వారా శ్రోతలకు లేదా ప్రేక్షకులు ప్రసారం చేయడానికి హక్కు కలిగివున్నాడని అభిప్రాయపడింది.

టాటా ప్రెస్ లిమిటెడ్ VS. మహానగర్ టెలిఫోన్ నిగం లిమిటెడ్ (1995)5 SCC 139 అనే కేసులో సుప్రీంకోర్టు వాణిజ్య భాషణం (అడ్వర్ టైజ్మెంటు) వాక్కు భావ ప్రకటన స్వాతంత్ర్యంలో భాగమని పేర్కొనింది.

**ఆటో శంకర్ ఆత్మ కథ కేసు :**

ఆర్. రాజగోపాల్ VS, స్టేట్ ఆఫ్ తమిళనాడు, (1994)6 SCC 632 ఇది “ఆటో శంకర్” ఆత్మక కేసుగా ప్రజాదరణ పొందింది. “ ఈ కేసులో సుప్రీంకోర్టు. తన అధికారులపై పరువు నష్టమునకు సంబంధించిన సామగ్రి ప్రచురించడంపై ముందుగా పరిమితులను విధించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అధికారమూ లేద పేర్కొనింది. తాము లేదా తమ సహచరులు పరువు నష్టమునకు గురి కావచ్చని భయపడు వబ్లిక అధికారులు అట్టి విషయ వస్తువులను ప్రచురించడం నుండి నివారించజాలరు. ప్రచురణ, కపటు సంగతులపై ఆధారపడినదని నిరూపించినచో, అట్టి సమనులు ప్రచురించిన మీదట నష్టపరిహారము తీసుకోనుటకు దావా వేయవచ్చును. అంతేకాకుండా, నంగతులను తగు విధంగా విచారించి నిర్ధారించిం తరువాత ప్రచురించబడినదని పత్రికలు నిరూపిస్తే చాలునని కూడ న్యాయస్థానం అభిప్రాయపడిండా కాగా 19 వ ఆర్టికలు క్రింద పొందుపరచిన హక్కులు, రాజ్యాంగంలోని 352 వ ఆర్టికలు క్రిం విధించబడిన అత్యయిక పరిస్థితి కాలంలో అస్తిత్వంలో వుండవు. అత్యయిక పరిస్థితి ప్రకటించబడి సమయంలో 19వ ఆర్థికలు నస్పెన్షనులో వుంటుంది. ఆ విధంగా అత్యయిక పరిస్థితి అమల్లో వున్నప్పుడు మీడియాపై సెన్సార్ షిప్పును విధించడం జరిగింది.

**వాక్ మరియు భావ ప్రకటన**
**స్వాతంత్ర్యంపై యుక్తమైన నిర్బంధనలు :**

మనం ఇంతకు ముందు చర్చించినట్లుగా, 19(1) (ఎ) వ ఆర్టికలు ఈ విషయంలో, నిర్ద్వందమైన హక్కును ఒసగలేదు. 19(2) వ ఆర్టికలు, వాక్కు, భావ ప్రకటన స్వాతంత్ర్యంపై పెట్టబడిన వరిమితులను గురించి వివరిస్తోంది. యుక్తమైన నిర్బంధనలను విధించడానికి కారణాలు ఇవి.

(2) రాష్ట్ర భద్రత

States) (బి) విదేశ రాజ్యాలతో స్నేహపూర్వక సంబంధాలు

(Friendly relations with foreig

(సి) శాంతి భద్రతలను కాపాడుట. (Public order)

(డి) మర్యాద లేదా నైతికత (Decency or morality)

(ఇ) న్యాయస్థాన ధిక్కారము (Contempt of Court)

(2) 2 (పరువు నష్టం)

(జి) నేరములకు పురిగొల్పుట (Incitement of an offence)

(హెచ్) భారతదేశ సార్వభౌమత మరియు అఖండత. (Sovereignity and integrity of India

**ప్రాథమిక హక్కులు**

పై అంశాలను సంగ్రహంగా చర్చిద్దాం.

(ఎ) దేశభద్రత : దేశ భద్రతను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం పౌరుల వాక్ మరియు భావ ప్రకటన స్వాతంత్ర్యా

లపై హేతుబద్ధమైన నిర్బంధనలను విధించవచ్చు.
రమేష్ థావర్VS. సేట్ ఆఫ్ మద్రాను (1950- SC 124) కేసులో సుప్రీంకోరు. దేశ భద్రత అనే వదానికి అరాన్ని విశదీకరించింది. ప్రతి సార్వజనిక క్రమ రాహిత్యమును, దేశ భద్రతకు ముప్పు అని భావించరాదు. ఈ పదము తీవ్రమైన హింసాయుతమైన క్రమరాహిత్యములనే సూచిస్తోంది. ఉదాహరణకు భద్రతకు అల్లర్లు, రాజ్యం యుద్ధం చేయడం అంతరత దాడులు.

(బి) విదేశీ రాజ్యాలతో స్నేహపూర్వక సంబంధాలు (Friendly relations with Foreign States): ఇది 19(1)(ఎ)వఆర్ధికలుపై విధించబడిన మరో నిర్బంధన.ఈ కారణాన్ని రాజ్యాంగ (1వ వవరణ) చట్టం,1951 ద్వారా రాజ్యాంగంలో వుంచబడింది. దీని ఉదేశం భారతదేశంతో సత్సంబంధాలు వున్న ఒక విదేశీ రాజ్యం పట్ల ఎల్లలులేని దురుద్దేశపూర్వక ప్రచారం చేయకుండా వుండే విధంగా ఈ నిర్బంధనను విధించడంజరిగింది.విదేశీ రాజ్య సంబంధాల చట్టం,1932విదేశీ ప్రముఖుల వట్ల నిందాపూర్వక చర్యలు తీసికొనినందుకు భారతీయ పౌరులకు దండనలను విధించడానికి నిబంధనలను విధించడం జరిగింది.
(సి) శాంతి భద్రతలను కాపాడుట (Public order): ఈ కారణముగా రాజ్యాంగ (1వ సవరణ) చట్టం, 1951 ద్వారా రాజ్యాంగమునకు ఈ క్లాజు చేర్చడం జరిగింది. రమేష్ థావర్ VS, స్టేట్ అఫ్ మద్రాసు (1950 SC 124) కేసులో సుప్రీంకోర్టు, శాంతి భద్రతల దృష్ట్యా వాక్, భావ ప్రకటన స్వేచ్ఛపై నిర్బంధనలు విధించడం, రాజ్యాంగం అనుమతించదని, ఆ కారణపై వాక్కు, భావ ప్రకటన స్వాతంత్ర్యం హక్కు పై నిర్బంధనలను విధించడానికి నిరాకరించింది. సూపరిటెండెంటు కేంద్ర కారాగారము, ఫతేమర్ VS. డా. రామ్ మనోహర్ లోహియా (AIR 1960 SC 633) కేసులో, "ప్రతివాది, భారత సోషలిస్టు పార్టీ జనరల్ సెకరెట్రీ. ఈయన ఉత్తరప్రదేశ్లో పెంచిన నీటి తీరువాను చెల్లించవద్దని ప్రజలను ప్రోత్సహిస్తూ, బహిరంగ ఉపన్యాసం ఇచ్చారు. దానితో ఆయన అరెస్టు అయ్యారు. ప్రాసిక్యూటు చేయబడి హైకోర్టు ద్వారా విడుదల చేయబడ్డాడు. ఈ విషయమై ఆ స్టేట్ గవర్నమెంటు సుప్రీంకోర్టులో అప్పీలు వేయగా, సుప్రీంకోర్టు దానిని కొట్టి వేసింది. ఈ కేసులో సుప్రీంకోర్టు ఇలా పేర్కొంది. "ఒక వ్యక్తి పన్ను లేదా బకాయిలను చెల్లించవద్దని ప్రజలను ప్రోత్సహించారని, దానితో శాంతి భద్రతలు క్షీణించే విధంగా, దీర్ఘకాలంలో విప్లవ ఉద్యమానికి దారి తీయగలదని అడ్వొకేటు జనరలు చేసిన వాదనను మేము అంగీకరించలేము. అట్టి ఆధార రహిత మరియు ఉహా జనిత ఆలోచనల ఆధారంపై ఒక ప్రాథమిక హక్కును అదువు చేయలేమన్నది మాత్రమే, మేము చెప్పగలం."

బాబూలాల్ వరాటే VS. స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (AIR 1961 SC 884) కేసులో క్రిమినలు ప్రొసీజరు కోడులోని 144 వ సెక్షన్ యొక్క శానసన మాన్యతపై వివాదము విచారణకు రాగా "న్యాయస్థానము, వాక్కు, భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కుపై, సబబు కాని నిర్బంధనలు విధించబడినవను కారణంపై దానిని ప్రశ్నించింది."
సుప్రీంకోర్టు సాధారణంగా సార్వజనిక శాంతి భద్రతలకు ప్రమాదం కలుగవచ్చునన్న భయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు 144 వ సెక్షన్ క్రింద మెజిస్ట్రేటు తీసుకొన్న ముందుగా ఊహించిన చర్య (anticipatory action) శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా తీసుకొన్న చర్య. అది చట్టబద్ధమైన చర్యల అణిచివేతకు ప్రత్యమ్నాయం కాదు. దాని వలన మెజిస్ట్రేటు తన అధికారాలను దుర్వినియోగపరచగలరన్న కారణంపై దానిని తిరస్కరించలేమని అభిప్రాయపడింది.

ఆర్టికల్ 19

మధు లిమాయే VS.సబ్ డివిజనలు మెజిసేటు మొంమీర్

(AIR 1971) కేసులో కూడ సుప్రీమ్ కోర్టు సార్వజనిక శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా, 144 వ సెక్షన్ ద్వారా, ప్రాధమిక హక్కుపై ఆంక్షలు విధించడం అనుమతించ దగినదని అభిప్రాయపడింది.

(4) ॥3 (మర్యాద లేదా నైతికత) :–
స్వాతంత్ర్యం, వలన సమాజ శ్రేయస్సుకు భంగం వాటిల కూడదు. అమర్యాద, అశ్లీలత విషయములను గురించి భారత శిక్షా స్మృతిలోని 292 నుండి 296 సెక్షను వ్యవహరిస్తున్నవి. వ్రాతలు, దృక్క నిరూపణములు, అశ్లీలమైనవైతే వాటిని అణిచివేయు వచ్చు మరియు వాటికి కారకులైన వారిసి శిక్షించవచ్చు, తద్వారా మర్యాదలను, నైతిక విలువలను పెంపొందింపజేయడానికి వీలు కలుగుతుంది.

రంజిత్ ఉదేషి VS. స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (AIR 1965 SC 881) కేసులో, అప్పీలుదారు ఒక 2 D.H. Lawrence Lady Chatterleyµs lover 6 విక్రయించారు. ఇది నిషేదిత పుస్తకం. ఆయనపై ఐ.పి.సి.లోని 292వ సెక్షన్ క్రింద నేరారోపణ చేయడం జరిగింది. ఆయన, సుప్రీంకోర్టులో, ఐ.పి.సి.లోని 292వ సెక్షన్, రాజ్యాంగం 19(1) (ఎ) వ ఆర్థికలు క్రింద హామీ ఇచ్చిన హక్కు, భావ ప్రకటన స్వాతంత్ర్యం ఉల్లంఘిస్తున్నందున, చెల్లుబడి కాదని వాదించారు.

19(1)(ఎ) వ ఆర్థికలు క్రింద వాక్కు మరియు భావ ప్రకటన స్వాతంత్ర్యంపై విధించవలసిన యుక్తమైన నిర్బంధనలను లేదా ఆంక్షలను, ఐ.పి.సి. 292వ సెక్షన్ కలిగివుందని సుప్రీంకోర్టు ఈ కేసులో అభిప్రాయపడింది.
(ఇ) న్యాయస్థాన ధిక్కారము (Contempt of Court) :–
న్యాయస్థాన ధిక్కారముల చట్టము
1971 ప్రకారం, ధిక్కారము, సివిలు లేదా క్రిమినలు ధిక్కారమై వుండవచ్చును. సివిలు ధిక్కారం, అన, న్యాయస్థానము యొక్క ఏదేని తీర్పు, డిక్రీ, ఆదేశము, ఉత్తరువు, రిట్టు లేదా ప్రాసెన్సుల పట్ల ఉద్దేశపూర్వకంగా అవిధేయతను చూపుట లేదా న్యాయస్థానమునకు ఇచ్చిన హామీని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించుట అని అర్థము.
క్రిమినలు ధిక్కారము అనగా న్యాయస్థానము అధికారమును హేళనకు గురిచేయు, అనత్య ప్రచారము చేయు లేదా తక్కువ పరచు లేదా తక్కువపరచునట్లు చేయు లేదా ఏవేని న్యాయిక చర్యలు జరుగుటను భంగపరచు లేదా తగు సమయములో జోక్యము చేసుకొను లేదా జోక్యము చేసుకొనునట్లు చేయు లేదా న్యాయపాలనలో ఏ విధముగా నైనను జోక్యము చేసుకొను. జోక్యము చేసుకొనునట్లు చేయు లేదా అడ్డగించు లేదా అడ్డగించునట్లు చేయు ఏదేని విషయము లేదా వనిని వదముల ద్వారా వ్రాయుట, మాట్లాడుట, లేదా సైగలు చేయుట లేదా దృశ్య ప్రతిరూపములను ప్రదర్శించుట ద్వారా ప్రచురించుట అని అర్థము.

రాజ్యాంగములోని 215వ ఆర్టికలు రాష్ట్ర హైకోర్టుకు, 129వ ఆర్టికలు సుప్రీంకోర్టు న్యాయస్థాన ధిక్కారమును శిక్షించుటకు అధికార మిస్తున్నది.

ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ VS. టి. నారాయణ నంబియార్ (AIR 1970 SC 2015) కేసులో, అప్పీలుదారు కేరళ రాష్ట్ర కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన, 1967 నవంబరు 9వ తేదీన పత్రికా విలేఖరుల గోష్ఠిలో న్యాయ వ్యవస్థపై అనేక విమర్శలు చేశారు. న్యాయవ్యవస్థ, అణిచివేత సాధనముగా వుందని, న్యాయమూర్తులలో, వర్గ వైషమ్యము, వర్గ పక్షపాతము, పేదలకన్నా ధనికులకే అనుకూలత మొదలైనటువంటి లక్షణాలు వారిలో ఎక్కువైపోయినవని ఆ గోష్ఠిలో విమర్శించారు.

# పంచమ వేదం

## సాహిత్యం



నూరేళ్ళకీ పదిహేడు మార్కులే వేసి జీవితంలో తప్పించిన
గురుదేవులకు చేతులు జోడించి వ్రాయునది
'నీకు చచ్చినా అర్థం కాదురా'- అని మీరు తిట్టుకుంటూ
చెప్పిన వేళ్ళ మీద లెక్క నాకు చచ్చాకనే అర్థమయ్యింది.
నేనెన్నిసార్లు లెక్కపెట్టుకున్నా నాచేతికి నాలుగు వేళ్ళే వుండేవి.
నాన్నకి కూడా అయిదోవేలు లేకనే మీరు గుండుసున్నలు
చుట్టిన ప్రోగ్రెస్ రిపోర్టు మీద ఎప్పుడూ వేలి ముద్ర
వెయ్యలేదు. పుచ్చపువ్వుల్లాంటి వెన్నెల రోజున కూడా అవేలు
లేకనే, అమ్మ గోరుముద్దలు తినిపించలేదు.
నేను తెల్లముఖం వేసినప్పుడెల్లా మీరదేదో అమృతభాషలో
తిట్టేవారు.నాకన్నం తప్ప అమృతం సయించదు.
నిజం చెప్పండి పంచముడంటే అయిదోవేలు లేని వాడనేనా
అర్థం? మా ముత్తాత ఏకలవ్యుడు చెప్పాడు
మీకు ఫీజు ఇవ్వకుండా మరణించినందుకు మన్నించండి
ఏమివ్వమంటారు?
ప్రాణాలే యిద్దామంటే-
ఇంతవరకూ నా బొందిలో తలదాచుకుని మైలపడ్డాయి.
అదీ కాక మీకు తలంటురోగం!
పోనీ, అతి సున్నితమైన నా మనోఫలకాన్ని మీకిచ్చేద్దామంటే
నా చావు మీకొచ్చి పడుతుంది.ఎలా చూసినా
మీకు నా దిష్టిబొమ్మనివ్వడమే ధర్మమనిపిస్తోంది.
ఏ గాంధీ జయంతినాడో మీరు చేసే సహపంక్తి భోజనమ్మీద
చెడుచూపు పడకుండా కాపాడుతుంది.
ఏకలవ్యుడు కూడా
భారతంలో ఓ దిష్టిబొమ్మ మా క్లాసులో పాండవుల్నీ,
కౌరవుల్నీ అడిగినట్లు చెప్పండి
కొత్తగా కేస్ట్ సర్టిఫికెట్ తెచ్చుకుని క్లాసులో చేరిన కర్ణుడికి
నా సానుభూతిని తెలియజేయండి.
ప్రతిభావంతులు వాళ్ళు మీ శ్లోకాలకు చప్పట్లు కొట్టేవారు.
నాకు మాత్రం అవి తిట్లులా అనిపించేవి.
నిజం చెప్పొద్దూ
మనుధర్మాలు వాత్సాయన కామసూత్రాల్లా వినిపించేవి.
దేవుడి నాలుగు శరీరమర్మాలూ
అశ్లీల భావ చిత్రాల్లా కనిపించేవి.
నా జన్మరహస్యం మీ శాస్త్రాల్లో రాయనందుకు నేనెప్పుడూ
కృతజ్ఞుడ్నే.
నన్నేవగించుకోవడానికి మీ నిఘంటువుల్లో శాపనార్థాలు
దొరకనప్పుడెల్లా నా తల్లి మాటే మీనోట్లో నానుతుండేది
పోనీలెండి, దూషణలోనైనా నా తల్లికే నేను పుట్టానని ఖరారు
చేశారు.
ముమ్మాటికీ మేం తల్లికి పుట్టిన బిడ్డలమే.
అమ్మే మాకు దైవం
గొప్పిళ్ళు వెలివేసిన కుంతెమ్మనయినా
మా యిళ్ళకొస్తే గొంతెమ్మను చేసి కొలుచుకుంటాం
ఏకలవ్యుడు దేవుళ్ళకు కాకుండా
తల్లికే పుట్టాడు

నన్ను దహించింది కిరోసిన్ కాదు–
అభిమానమేనని పత్రికలవాళ్ళతో చెప్పండి
మంటల్లో కాలినప్పుడు నా శరీరమే
నాకు కంపు కొట్టింది.
అచ్చంగా బతికున్న మీ దగ్గర కొట్టే కంపే.
అప్పుడర్థమయ్యింది మాష్టారూ

మీకూ నాకూ వున్న తేడా.
కులం కాల్చకుండానే కంపుకొడుతుంది కదండీ మిమ్మల్ని
చంపినా పాపం లేదని మావాళ్ళంటువ్వా
అసలు మీరు బతికున్నదెప్పుడు?
ఊపిరితో వుండి తన పిండాకూడు తనే తినేవాణ్ణి
'సచ్చినోడ'నేది మా అమ్మ.
మీరు నన్ను చూసి నవ్వినప్పుడెల్లా
పెదవుల్లేని పుర్రెదంతాలు కనిపించేవి
వీరుడు ఏకలవ్యుడు శవాలను చంపడు
చివరిగా ఒక్క మాట నా అంతిమ యాత్రలో పాల్గొన్న శకుని
మామలకు ధన్యవాదాలు చెప్పండి వాళ్ళ కన్నీటిధారలకు
ఊళ్ళో వరదొచ్చిందట కదా! నేను చూస్తూనే వున్నాను.
వాళ్ళ ఏడుపు ముఖాలమీద మేకప్ చెరిగిపోయి పులిచారలు
బయటపడ్డాయి వాళ్ళస్మారకోపన్యాసాల నిండా బ్యాలెట్
పెట్టెల ముక్కవాసనే.
అయినా వాళ్ళు నాకెంతో మేలు చేశారు.
నా సజీవదహనానికి బియ్యం కార్డు మీద కిరోసిన్ సరఫరా
చేసింది వాళ్ళే.
రేపు అడవిలో ఏకలవ్యుడు వాళ్ళను ఉచితంగా దహనపరచి
నా రుణం తీర్చుకుంటాడు.

(గురువుల కులపిచ్చికి బలయిపోయిన విద్యార్థులు దాకె బాలాజీ, డొకా పద్మనాభరావులకు)

**– పంచమ వేదం నుండి**

**సతీష్ చందర్**

ప్రముఖ సంపాదకులు


## Advertisment Tariff

| | | |
|---|---|---|
| **కలర్ ఫుల్ పేజీ (బ్యాక్)** | : | **రూ.50,000/-** |
| **కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్)** | : | **రూ.30,000/-** |
| **కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్)** | : | **రూ. 20,000/-** |

## బ్లాక్ & వైట్

| | | |
|---|---|---|
| **ఫుల్ పేజీ** | : | **రూ.30,000/-** |
| **ఆఫ్ పేజీ** | : | **రూ. 20,000/-** |
| **క్వాటర్ పేజీ (బ్యాక్)** | : | **రూ. 10,000/-** |

**Cell : 9381205266**
**8977022449**

## విలేకరులు కావలెను

**తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న**
**జన సమయం పక్షపత్రికకు**
**తెలంగాణలోని అన్ని నియోజక వర్గాల నుండి విలేకరులు కావలెను**

ఆసక్తి కలిగినవారు సంప్రదించండి

**సెల్ : 9381205266**
**8977022449**

# వేసవి తాపం.. ఈ పానీయాలతో పొందండి ఉపశమనం

ఆరోగ్యం

వేసవి కాలం వచ్చేసింది. ఇంట్లో నుండి కాలు బయటపెట్టడం ఆలస్యం భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక బయట పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి అలిసిపోవడం



ఖాయం. ఈ వేడికి తట్టుకోలేక డీహైడ్రే షన్, కళ్లు తిరగడం లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ఎండాకాలంలో చలువ చేసే పదార్థాలు, పానీయాలు తాగాలని చెప్తారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక రోడ్డు మీద ఏది పడితే అది తాగుతున్నారా? అయితే అనారోగ్యాన్ని మీరంతట మిరే కొని తెచ్చుకున్నట్లే. అందుకే ఆరోగ్యంగా ఇంట్లోనే చలువ చేసే పానీయాలను తాగుతూ ఈ వేసవి నుండి ఉపశమనం పొందండి.

**సబ్జా గింజల పానీయం:**ఒకప్పుడు ఒంట్లో వేడి చేసిందంటే చాలు, చాలా మంది సబ్జా గింజలను నానబెట్టుకుని వాటిలో చక్కెర వేసుకుని ఆ పానీయాన్ని తాగేవారు. ఇప్పుడు చాలా మంది దాన్ని మర్చిపోయారు. కానీ ఈ వేసవిలో మన ఒంటికి చలవ చేసే పానీయాల్లో సబ్జా చాలా మేలు. ఈ గింజల్లో మహిళలకు కావల్సిన ఫోలేట్ తో పాటు అందాన్ని ఇనుమడింపజేసే విటమిన్ “ఇ” విటమిన్ అధికంగా ఉంటుంది. వీటిని తాగడం వలన అధిక బరువు, మలబద్ధకం, మధుమేహం, డీహైడ్రేషన్, శ్వాసకోస వ్యాధుల నుండి ఉపశమనం పొందవచ్చు. నానబెట్టిన సబ్జా గింజలను, గ్లాసు నీళ్లలో పంచదార వేసుకొని తాగాలి. ఇష్టమున్న వారు అందులో నిమ్మకాయ కూడా కలుపుకోవచ్చు.

**నిమ్మ పుదీనా పానీయం :**ఇక వేసవి అంటే అందరికి గుర్తొచ్చేది నిమ్మ సోడా. బయట సోడాలు దొరక్కపోతే ఎంచక్కా ఇంట్లోనే నిమ్మకాయ నీళ్లలో పంచదార కలుపుకొని కాసిన్ని ఐస్ ముక్కలు వేసుకొని తాగేస్తూ వేసవి తాపం ను తీర్చుకుంటారు. అయితే ఈసారి ఈ నిమ్మరసం లోకి కొద్దిగా పుదీనా ను కూడా యాడ్ చేసుకోండి.ఒక గ్లాసు నిమ్మ-పుదీనా జ్యూస్ తీసుకుంటే 76 కేలరీల శక్తి శరీరానికి అందుతుంది. అంతేకాకుండా దీనిలోని 40 గ్రా. సోడియం, 20.1 గ్రా. కార్బోహైడ్రేట్స్ శరీరానికి మేలు చేస్తాయి. దీని ద్వారా శరీరంలో ఉన్న వేడి ఇట్టే మాయమవుతుంది.

**పుచ్చకాయ జ్యూస్ :** ఎండాకాలంలో పిల్లలు ఎంతో ఇష్టంగా తినే కాయ .. పుచ్చకాయ. వేసవిలో చలువ చేసే పదార్థాల్లో పుచ్చకాయ ముందు ఉంటుంది. వీటిలో ఉండే కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్ శరీరాన్ని ఉత్తేజపరుస్తాయి. అంతేకాకుండా పుచ్చకాయలో కొలెస్ట్రాల్ ఉండదు. ఎప్పుడు పుచ్చకాయ ను ముక్కలుగా తినడం కాకుండా దాంతో జ్యూస్ చేసుకొని తాగితే అధిక ప్రోటీన్లు లభిస్తాయి. చాలా సులభంగా ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు. పుచ్చకాయ ముక్కలను విత్తనాలు లేకుండా గ్రైండ్ చేసుకోవాలి. అందులో కొద్దిగా నిమ్మ రసం, కొద్దిగా దానిమ్మ గింజలు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ రసాన్ని ఒక గ్లాసులో పోసి పుదీనా, ఐస్ ముక్కలు వేసి తాగాలి. ఈ వాటర్ మిలన్ చిల్లర అటు పిల్లలకే కాదు పెద్దవాళ్ళు కూడా బాగా ఇష్టపడతారు.

**ఆరెంజ్ జ్యూస్:** వేసవిలో చలువ చేసే పానీయాల్లో మరొకటి ఆరెంజ్ జ్యూస్. మార్కెట్ లో ఎన్నో కృత్రిమ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే వాటన్నింటిని పక్కన పెట్టి ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా చేసుకుంటేనే ఆరోగ్యానికి మంచిది. ఇక ఎంతో రుచిగా ఉండే ఈ జ్యూస్ లో కార్బో హైడ్రేట్స్, ప్రోటీన్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఆరెంజ్ లో జీరో కొలెస్ట్రాల్ ఉంటుంది. దీని వలన డీహైడ్రేషన్ అవ్వకుండా ఉంటుంది. ముఖ్యంగా ఎండలో బాగా ఎక్కువ కష్టపడేవారికి ఈ జ్యూస్ ఎంతో మేలుచేస్తుంది. గ్లాసులో కొంచెం మంచి నీళ్లు తీసుకొని దానికి ఒక నారింజ పండు జ్యూస్, ఒక నిమ్మకాయ రసాన్ని కలపండి. ఆ తర్వాత దాన్ని ఫ్రిజ్ లో పెట్టి చల్లబడ్డాక సేవించండి.

# యోగా ప్రయోజనాలు

**యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు.. అనేక విధాలుగా దోహదం చేస్తుంది.. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, నిరంతర పరుగుల మధ్య ప్రశాంతత కోసం చాలామంది యోగాను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా యోగాను శారీరక దృఢత్వం, వశ్యతను పెంచే వ్యాయామంగా భావించినప్పటికీ, దాని ప్రభావం అంతకంటే చాలా ఎక్కువగా ఉంటుంది.**

ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, నిరంతర పరుగుల మధ్య ప్రశాంతత కోసం చాలామంది యోగాను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా యోగాను శారీరక దృఢత్వం, వశ్యతను పెంచే వ్యాయామంగా భావించినప్పటికీ, దాని ప్రభావం అంతకంటే చాలా ఎక్కువగా ఉంటుంది. యోగా శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును, భావోద్వేగాలను, ఆత్మను కూడా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది.



క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా వ్యక్తిలో అంతర్గత ప్రశాంతత, ఆత్మపరిశీలన, భావోద్వేగ సమతుల్యత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. యోగాలోని ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి వ్యక్తిని తనతో తాను గడపడం నేర్పించడం. నేటి కాలంలో చాలామంది మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, వివిధ రకాల శబ్దాల మధ్య జీవిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరి ఆలోచనలను వారు గమనించే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయితే యోగా ఆసనాలను చేస్తున్నప్పుడు శ్వాస, శరీర కదలికలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా వ్యక్తి తనను తాను మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం పొందుతాడు. మొదట్లో ఇది అసౌకర్యంగా అనిపించినప్పటికీ, క్రమంగా ఆత్మపరిశీలన అలవాటుగా మారుతుంది.

## ఒత్తిడిని తగ్గించేందుకు..

భావోద్వేగాల వల్ల కలిగే అంతర్గత ఒత్తిడిని తగ్గించడంలో కూడా యోగా సహాయపడుతుంది. చాలామంది తమ భావాలను అణచిపెడతారు లేదా పట్టించుకోరు. కానీ అవి శరీరంలోనే నిలిచిపోయి మానసిక ఒత్తిడికి కారణమవుతాయి. యోగా ఈ భావోద్వేగాలను బలవంతంగా బయటకు తీసుకురాదు. అయితే వాటిని గుర్తించి విడిచిపెట్టేందుకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తుంది. దీని వల్ల గతంలో తీవ్రంగా స్పందించే పరిస్థితులపట్ల కూడా వ్యక్తి క్రమంగా సమతుల్యంగా స్పందించడం ప్రారంభిస్తాడు. యోగ శరీరంపై తిరిగి విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రోజువారీ జీవితంలో చాలామంది తమ శరీరాన్ని కేవలం పనులు చేయడానికి ఉపయోగించే సాధనంగా మాత్రమే భావిస్తారు. యోగా సాధన ద్వారా శరీరం అలసిపోయిందా, బలంగా ఉందా, విశ్రాంతి అవసరమా వంటి సంకేతాలను గమనించడం ప్రారంభిస్తారు. చిన్న చిన్న కదలికలకూ అర్థం ఉన్నట్లు అనిపిస్తుంది. దీంతో శరీరం వ్యతిరేకంగా కాకుండా కలిసి పనిచేస్తోందనే అవగాహన పెరుగుతుంది.

## ప్రశాంతతను ఆస్వాదించేందుకు..

నిశ్శబ్దాన్ని, ప్రశాంతతను ఆస్వాదించడం కూడా యోగా నేర్పించే ముఖ్యమైన అంశం. ఎప్పుడూ కదలికలతో నిండిన జీవితంలో నిశ్శబ్దం చాలా మందికి అసౌకర్యంగా అనిపిస్తుంది. బయట ప్రశాంతంగా ఉన్నప్పటికీ మనసు మాత్రం నిరంతరం ఆలోచనలతో పరుగులు తీస్తూ ఉంటుంది. యోగా చిన్న చిన్న విరామాల ద్వారా ఈ నిశ్శబ్దాన్ని పరిచయం చేస్తుంది.

# వారం పాటు బీట్ రూట్ జ్యూస్ తాగితే.. బీపీతో సహా ఈ సమస్యలకు చెక్..!!



బీట్‌రూట్. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. హృదయ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ రసం అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉండే ఎరుపు రంగు కారణంగా ఇది రక్తహీనత ఉన్నవారికి చాలా మేలు చేస్తుందని అంటారు. బీట్ రూట్ ను జ్యూస్ చేసుకుని ప్రతి రోజూ తీసుకుంటూ ఉంటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయని చెబుతారు. వారం పాటు ఈ జ్యూస్ తాగితే శరీరం లో వచ్చే మార్పుల పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తనాళాలను విస్తరింపజేయడానికి సహాయపడతాయి. రక్తనాళాలు విస్తరింపజేసి నప్పుడు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, దీనివల్ల గుండెపై భారం తగ్గుతుంది. ఒక అధ్యయనం ప్రకారం ఒక వారం పాటు క్రమం తప్పకుండా బీట్‌రూట్ రసం తాగడం వల్ల రక్తపోటు 5-10 వరకు తగ్గుతుందని తేల్చారు. బీట్‌రూట్ లో బీటాలైన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఈ సమ్మేళనం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక అధ్యయనంలో, బీట్‌రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాపుకు కీలక సూచిక అయిన సి-రియాక్టివ్ ప్రోటీన్ తగ్గుతుందని కనుగొన్నారు. వాపు తగ్గడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, కీళ్ల నొప్పులు తగ్గుతాయి, జీవక్రియ పెరుగుతుంది. ఒక వారం పాటు బీట్‌రూట్ రసం తాగడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. వైద్యుల సలహా మేరకు బీట్‌రూట్ లోని సమ్మేళనాలు గ్లూటాథియోన్‌ను పెంచడం ద్వారా కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. గ్లూటాథియోన్ అనేది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ రసం తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. బీట్‌రూట్ రసంలోని పీచుపదార్థం ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. ఇది పేగులలోని లాక్టోబాసిల్లస్ వంటి మంచి బ్యాక్టీరియాకు ఆహారం అందించి, జీర్ణ వ్యవస్థను బలపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ప్రతిరోజూ సుమారు 100-200 మిల్లీలీటర్ల (అర గ్లాసు నుండి ఒక చిన్న గ్లాసు వరకు) బీట్‌రూట్ రసం తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు. బీట్‌రూట్ రసం ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉన్నవారు దీనిని సేవించకూడదు. అయితే, వైద్యుడి సలహా మేరకు బీట్ రూట్ జ్యూస్ తీసుకోవటం ఉత్తమం.

# అంతర్జాతీయ క్రికెట్‌కు స్టార్ క్రికెటర్ వీడ్కోలు

క్రీడలు


అంతర్జాతీయ క్రికెట్‌లో మోస్ట్ టాలెంటెడ్, క్రమశిక్షణ గల బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న న్యూజిలాండ్ గొప్ప దిగ్గజం కేన్ విలియమ్సన్ హఠాత్తుగా వీడ్కోలు పలికాడు. సుదీర్ఘంగా దాదాపు 16 ఏళ్ల పాటు కివీస్ దేశానికి ప్రాతినిధ్యం వహించి, క్రీడారంగంలో చెరగని ముద్ర వేసిన ఆయన, తన అంతర్జాతీయ కెరీర్‌కు తక్షణమే ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించి క్రీడా జగత్తును ఆశ్చర్యపరిచాడు. ఈ ప్రకటనతో న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసిందనే చెప్పాలి. ప్రస్తుతం 35 సంవత్సరాల వయస్సున్న కేన్ విలియమ్సన్ ఇటీవలే ఇంగ్లాండ్‌తో లార్డ్స్ మైదానంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో చివరిసారిగా మైదానంలోకి అడుగుపెట్టాడు. క్రికెట్ ప్రపంచంలో భారత జట్టు మాజీ సారథి విరాట్ కోహ్లీతో ఉన్న ప్రత్యేకమైన అనుబంధం గురించిన పరిచయం కూడా అందరికీ తెలిసిందే. వీరిద్దరి మధ్య అండర్-19 ప్రపంచకప్ సమయం నుంచే ఒక గట్టి స్నేహపూర్వక పోటీ కొనసాగుతోంది. కేన్ ఆట నుచి శాశ్వతంగా తప్పుకోవడం ఇప్పుడు క్రీడాభిమానులను కలచివేస్తోంది. అద్భుతమైన పరుగుల రికార్డు, శతకాలు తన అప్రతిహత పోరాటంతో జట్టును అనేకమార్లు గట్టెక్కించిన కేన్ విలియమ్సన్, మొత్తం 378 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలోనే అత్యధికంగా 19,346 పరుగులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. పరుగుల సేకరణలో ఆయన కనబరిచిన అచంచల ప్రదర్శనే ఈ స్థానానికి కారణం. ఇందులో 48 శతకాలతో పాటు 6 అద్భుతమైన ద్విశతకాలు నమోదు కావడం కేన్ విలియమ్సన్ నిలకడకు సాక్ష్యంగా నిలుస్తోంది.అంతర్జాతీయ క్రికెట్‌లో 2010లో అరంగేట్రం చేసిన కేన్ విలియమ్సన్.. అందరిలా కేవలం భారీ హిట్టింగ్‌పై దృష్టి పెట్టకుండా, సమయోచితంగా ఆడడం ఆయన ప్రత్యేకత. ఆయన ఆటలో లాలిత్యం, క్రమశిక్షణతో కూడిన పరుగుల ప్రవాహం ఉండేవి. ఆయన బ్యాటింగ్ శైలిని ఆధునిక యుగంలో ప్రామాణికంగా పలువురు అగ్రశ్రేణి క్రికెటర్లు వర్ణిస్తూ ఉంటారు. తెలుగోళ్లకు సుపరిచితుడు కేన్ విలియమ్సన్ తెలుగు వాళ్లకు ఎంతో సుపరిచితుడు. ఆయన ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సారథ్య బాధ్యతలు కూడా నిర్వహించిన సంగతి తెలిసిందే. తెలుగు ప్రేక్షకులు ఆయనను ముద్దుగా కేన్ మామ అని పిలుచుకుంటారు. కేన్ మామ రిటైర్మెంట్ నిర్ణయంతో తెలుగు అభిమానులు ఎంతో నిరాశను వ్యక్తం చేస్తున్నారు. డబ్ల్యూటీసీ విజయంతో చిరస్మరణీయ శిఖరం కేన్ విలియమ్సన్ సారథిగా అనేక అపూర్వ విజయాలు నమోదు చేశారు. ముఖ్యంగా 2019 వన్డే ప్రపంచకప్‌లో తమ అద్భుత బలంతో ఫైనల్ చేరుకుని టైటిల్ కు అడుగు దూరంలో నిలిచాడు. ఆ ఫైనల్ పోరులో విజయం చేజారినా కేన్ విలియమ్సన్ ప్రశాంతంగా వ్యవహరించిన తీరుకు అందరూ మెచ్చుకున్నారు. ఆ ఓటమిని చిరునవ్వుతో దాటుకుని, జట్టుని ఉన్నతంగా నిలబెట్టి ప్రపంచ మేధావుల గౌరవం పొందడం అసాధారణ విషయం. ఆయన నాయకత్వంలోనే అసలు సిసలైన మైలురాయి 2021లో సమకూరింది. ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో బలమైన టీమిండియాను ఎదుర్కొని, తమ వ్యూహాత్మక చతురతతో చారిత్రాత్మక విజయాన్ని సాధించారు.



సినిమా


# చరణ్‌ని చూస్తే ఎంతో గర్వంగా ఉంది.. 'పెద్ది'పై అల్లు అర్జున్ ట్వీట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన చిత్రం "పెద్ది". 'ఉప్పెన' మూవీ ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా,జగపతిబాబు, శివరాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు విజువల్స్ సమకూర్చారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్త సమర్పణలో.. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీష్ కిలారు ఈ మూవీని నిర్మించారు. ఒక గ్రామం ఆత్మగౌరవ పోరాటాన్ని స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఆవిష్కరించి అద్భుత విజయాన్ని అందుకుంటున్నారు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మొదటి ఆట నుంచే బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుని దూసుకుపోతుంది. కాగా ఈ చిత్రంపై సాధారణ ప్రేక్షకులే కాకుండా టాలీవుడ్ ప్రముఖుల నుంచి కూడా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు లేటెస్ట్ గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాను ప్రత్యేకంగా వీక్షించి తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు చిత్ర యూనిట్‌ను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. అల్లు అర్జున్ ఆ పోస్టులో.. "నా ప్రియమైన రామ్ చరణ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. రఫ్‌గా, సహజంగా కనిపించే పాత్రలో ఆయన చూపించిన నటన అసాధారణం. పాత్ర కోసం చేసిన శారీరక మార్పు, తెరపై చూపించిన ఎనర్జీ, అలాగే డ్యాన్స్‌లో




కనబరిచిన గ్రేస్ అన్నీ అద్భుతంగా ఉన్నాయి. ప్రతి అంశంలోనూ ఆయన తన అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. చరణ్ ని చూస్తుంటే నిజంగా ఎంతో గర్వంగా ఉంది. ఆయనకు లభిస్తోన్న ప్రశంసలకు రామ్‌చరణ్ పూర్తిగా అర్హుడు అంటూ ట్వీట్ చేశారు. అలానే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ గురించి ప్రస్తావిస్తూ.. జగ్గుభాయ్ (జగపతిబాబు)తో పాటు అందరూ అద్భుతంగా నటించారని, కథానాయిక జాన్వీ కపూర్‌కు తన ప్రేమాభిమానాలు తెలియజేస్తున్నానని బన్నీ పేర్కొన్నారు. ఈ మూవీ దర్శకుడు బుచ్చిబాబును ప్రత్యేకంగా అభినందిస్తూ.. ప్రతి పాత్రను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, రామ్ చరణ్‌ను మరింత గొప్ప స్థాయిలో ఆవిష్కరించారంటూ కొనియాడారు. ఇక ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కేవలం 5 రోజుల్లోనే రూ. 315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది.

# సినిమాలకు 'గుడ్ బై.. బిచ్చగాడు' ఫేమ్ విజయ్ ఆంటోనీ..!!



తమిళ చిత్ర పరిశ్రమతోపాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న హీరో విజయ్ ఆంటోనీ తమిళ ప్రేక్షకులకు విజయ్ ఆంటోనీ సుపరిచితమే కానీ తెలుగువారికి మాత్రం 'బిచ్చగాడు' హీరో అనగానే టక్కున గుర్తుపట్టేస్తారు. అలా ఒక్క సినిమాతోనే తెలుగులోనూ ఫ్యాన్స్ ను ఏర్పరచుకున్నారు విజయ్ ఆంటోనీ. విజయ్ ఆంటోనీ కెరీర్ ను మలుపు తిప్పిన సినిమా బిచ్చగాడు.. తల్లి ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఒక కోటీశ్వరుడు 48 రోజులు పాటు బిచ్చగాడిగా మారతాడు. ఈ ఎమోషనల్ డ్రామా టాలీవుడ్ లో సంచలన విజయం సాధించింది. తెలుగులో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ అప్పట్లోనే రూ. 25 కోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టి ఔరా అనిపించింది. అయితే ఈ మూవీకి సీక్వెల్ గా బిచ్చగాడు 2 సినిమా 2023 లో విడుదలైంది. ఈ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ఇక విజయ్ ఆంటోనీ తన కెరీర్ లో బిచ్చగాడు సినిమాతోపాటు నకిలీ, డాక్టర్ సలీమ్, భేతాళుడు, రోషగాడు, లవ్ గురు ఇలా అనేక సినిమాలు చేశారు. ఇక విజయ్ ఆంటోనీ సినిమాల్లో స్టార్ హీరో ఇమేజ్ కంటే కథా బలమే ఎక్కువగా ఉంటుంది. ఆయన సినిమాలు అన్నీ సస్పెన్స్, సైకాలాజికల్, ఎమోషనల్ థ్రిల్లర్ గా రూపొందించినవే. అలాగే విజయ్ ఆంటోనీ తన సినిమాల్లో కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, ఎడిటర్ గా ఇలా అనేక బాధ్యతలు తీసుకుంటారు. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ అని బ్యానర్ నెలకొల్పి తమిళంతోపాటు తెలుగులోనూ డైరెక్ట్ గా సినిమాలు చేస్తుంటారు విజయ్ ఆంటోనీ. అయితే విజయ్ ఆంటోనీ కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం ఆయన నూరుసామి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ మేరకు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు ఈ చిత్రంలో రైతుగా నటించారు.. కదా ఆ అనుభవం ఎలా ఉంది..? అని రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు.. విజయ్ ఆంటోనీ సమాధానం చెప్తూ.. 'నేను ఎప్పుడూ ఆహ్లాదకరమైన జీవితాన్ని కోరుకునే వ్యక్తిని. ప్రస్తుతం నాకు చెన్నైలో పని ఎక్కువగా ఉంటుంది. అందువల్ల నేను ఎక్కువగా అక్కడే ఉండాల్సి వస్తోంది. నాకు సాధనమైన జీవిన శైలి అంటేనే ఇష్టం. విలేజ్ లో జీవించడం ఇష్టం. రాబోయే రెండు మూడేళ్లలో పొలాచ్చి ప్రాంతంలో ఒక స్థలం కొనుగోలు చేసి అక్కడే స్థిరపడతాను.. అని విజయ్ ఆంటోనీ చెప్పుకొచ్చారు.

# పొలిటీషియన్లతో క్రికెట్ ఆడుకునేది జర్నలిస్టులే.!

## మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి చలోక్తి





**మహబూబ్‌నగర్,జన సమయం ప్రతినిధి:**

పొలిటిషియన్లతో సైతం క్రికెట్ ఆడుకునే చాకచక్యం, చతురత, విజ్ఞత జర్నలిస్టులకు మాత్రమే ఉంటుందని మహబూబ్ నగర్ నగర కార్పొరేషన్ డిప్యుటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు సమావేశాలకు విశిష్ట అతిథిగా హాజరైన సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. జర్నలిస్టులు స్టేడియంలో క్రికెట్ ఆడారని, బయట పొలిటిషియన్లతో క్రికెట్ ఆడుకుంటారని చలోక్తి విసరడంతో అక్కడ అంతా నవ్వులు పూసాయి. జర్నలిస్టులంతా సంతోషం వెలుబుచ్చారు. జర్నలిస్టులు సోషల్ ఇంజనీరింగ్ తెలిసినవారని, ప్రజా సమస్యల పైనా క్రికెట్ ఆడుకుంటారని అన్నారు. దారి తప్పిన రాజకీయ నాయకుల లోపాలు ఎత్తిచూపటమే జర్నలిస్టుల వృత్తి ధర్మమని పేర్కొన్నారు. జర్నలిస్టుల ప్రశంసాపూర్వక వార్తలు, కథనాలే తమకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు తాపత్రయపడతామని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మెట్టు కాడి ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు స్పందించిన మారేపల్లి సురేందర్ రెడ్డి త్వరలోనే జర్నలిస్టులందరికీ సొంత గూడు కల నెరవేరుస్తామని, అందుకోసం తమ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కట్టుబడి ఉన్నారని చెప్పారు. భవిష్యత్తులో పొలిటీషన్లకు, జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తే మరింత మంచిగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర చారి, నరేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు బసవరాజు, డాక్టర్ బండి విజయ్ కుమార్, మెట్టుకాడి ప్రభాకర్, మహ్మద్ రఫీ,కె.సుకుమార్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.













# వలసలు ఆగాలన్నా, రైతులు సంతోషంగా ఉండాలన్నా పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి కావాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**(జన సమయం ప్రతినిధి):**

మహబూబ్‌నగర్ మీ పాలమూరు బిడ్డగా రెండురోజులుగా జిల్లా రైతులకోసం సాగునీరు ప్రాజెక్టులను పరిశీలించానని సమస్యలు ఏవిధంగా పరిష్కరించాలి ప్రాజెక్టులు ఏవిధంగా పూర్తి చేసుకోవాలో సూచనలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి అధ్యక్షతన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి సహచర మంత్రులు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాలమూరు వాసులవలసలకష్టాలు, ఆత్మహత్యలనష్టాలు మనకు తెలుసనీ, పాలమూరులో ఊరు లేకపోయినా, పార్లమెంటులో నోరు లేకపోయినా ఇక్కడికి రాజకీయంగా వలస వచ్చిన కేసీఆర్ ను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకొని పార్లమెంట్ సభ్యునిగా గెలిపించారని, కానీ పాలమూరుకు తిరిగి ఒక్కసారి రాలేదు, పార్లమెంటులో గొంతు వినిపించలేదన్నారు. ఒక తల్లిగా ఇక ఏ తల్లికి గుండెకోత ఉండొద్దని సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కానీ కెసీఆర్ మేకవన్నె పులి అని గుర్తించక ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే... పదేళ్లలో పాలమూరు జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ విమర్శించారు. ప్రతిపక్ష సభ్యులు కొందరు పాదయాత్రలు చేస్తామంటున్నారని పాదయాత్ర కాదు కాశీదాక పొర్లు దండాలు పెట్టినా మీరు చేసిన పాపాలు తొలిగిపోవు, ప్రజలు క్షమించరని చెప్పారు. జడ్పీటీసీగా మీరు నాటిన ఈ మొక్క ముఖ్యమంత్రిగా వృక్షమై తిరిగి మీ ముందుకు వచ్చాడనీ, పాలమూరులో గెలిపిస్తే పారిపోయి గజ్వేల్ లో పోటీ చేసిన కెసీఆర్ పాలమూరు ద్రోహినా నేను పాలమూరు ద్రోహినా అని ప్రజలను ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నామనీ స్పష్టం చేశారు. పదేళ్లలో కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్... ఉద్దండపూర్ మునిగితే 800 కోట్లు ఇవ్వలేదనీ.. ఇవ్వకపోగా నిర్వాసితులను జైల్లో పెట్టి కొట్టించాడని గుర్తు చేశారు. అందుకే మట్టికి పోయినా మనోడే పోవాలని పెద్దలు చెప్పారన్నారు. ఈ 30 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులకొరకు 22 వేలకోట్లు ఖర్చు చేస్తే మీ పాలమూరు బిడ్డగా ఈ జిల్లాలో ప్రాజెక్టులకోసం 8 వేలకోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జైళ్లు కట్టాలని వాళ్లు అనుకుంటే స్కూళ్లు కట్టాలని మనం అనుకున్నాం. అందుకే ట్రిబుల్ ఐటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు. ఏం చదవాలన్నా పాలమూరు జిల్లాకు వచ్చేలా కొడంగల్ లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని చెప్పారు. హనుమాండ్ల గుడిలేని తండా, గూడెం ఉన్నదేమో కానీ ఇందిరమ్మ ఇల్లు లేని గూడేలు లేవు తండాలు లేవని అన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాలప్రాజెక్టు కొరకు భూములు కోల్పోయిన గ్రామస్తులఅవస్తలు. కష్టాలు మాకు తెలుసని అందుకే ఉదండాపూర్ లో భూములు కోల్పోయిన రైతులబ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం ఉన్నా కూడా భూ నిర్వాసితులసమస్యలు తీర్చడం వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ చాలా ముఖ్యమైనదని ఇక్కడి నుండి కుడి కాలువ ద్వారా మునుగోడు వరకు రైతులకు సాగు నీరు అందుతుందని, అదే ఎడమ కాదువ ద్వారా కొడంగల్, పరిగి, వికారాబాద్ రైతులకు సాగు నీరు అందుతుందని చెప్పారు. ఉదరంగాపూర్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించినందుకు ముఖ్యమంత్రికి రైతులతరపున ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్ నగర్ లో మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, జడ్చర్లలో రోడ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ) చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డా.పర్ణిక రెడ్డి, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

Editor, Publisher & Owner, & Place of Publication: V. YADAMMA H.No. C154,Parvathapur Village,Ghanapur Mandal Wanaparthy Dist.Telangana - 509380, email : janasamayam@gmail.com, Cell : 9381205266,8977022449
Printed at : Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubnagar,Telangana-509001.
Office : H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com